

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

కొందరు అసూయతో కలలు కంటున్నారు.కానీ అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు



సంపుటి : 14 | సంచిక : 16 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 13-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ

**అమరావతి :జనవరి 12 (పల్లె వెలుగు):**



మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు సవాళ్లను అధిగమించి 2025లో సాధించిన ఫలితాలకు మించి ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన వ్యవస్థలను గాడిన పెట్టి సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. 2025 ఏడాదిలో మంచి ఫలితాలతో ప్రజల ఆశల్ని నిలబెట్టి విశ్వాసాన్ని మళ్లీ నింపామని తెలిపారు. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు.సంక్షేమ పాలనకు మరొక మైలురాయిగత ప్రభుత్వ విధానాలతో కనీసం అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని సీఎం చంద్రబాబు అన్నారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్

**నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపుని చ్చారు.**

**ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యత**

**దేశంలో గత ఏడాది 4.80 లక్షల ప్రమాదాలు**

**1.70లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.**


**జనవరి 12 (పల్లె వెలుగు):**

ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులేకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలుచేయాలని, బంక్‌లలో పనిచేసే సిబ్బందికి ఈ సమా చారం చేరవేసి అమలుచేయాలని ఆదేశించారు.



## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు.. జీతాలెప్పుడు?

అత్యవసర సేవలనందించే ప్రభుత్వ శాఖల్లో ఒకటైన వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులకు ఈనెల 12 రోజులు పూర్తయినప్పటికీ డిసెంబరు జీత భత్యాలు కోసం ఎదురు చూస్తున్నారు.స్టాఫ్ నర్సులకు సాధారణ సెలవుల తగ్గింపుపై వ్యతిరేకత అత్యవసర సేవలనందించే ప్రభుత్వ శాఖల్లో ఒకటైన వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం). దీనికి తోడు కొద్దిరోజుల క్రితం విధుల నిర్వహణ, పనిగంటలను, వివిధ విభాగాలను సాకుగా చూపుతూ సాధారణ సెలవులను కుదించడం కొత్త సమస్యలకు ఎన్‌హెచ్‌ఎం కేంద్రమైంది.






## పండగ వేళ మందుబాబులకు షాక్..

**అమరావతి,జనవరి 12 (పల్లె వెలుగు):**



కొత్త ఏడాది వచ్చి కొన్ని రోజులే అయింది. సంక్రాంతి పండగ కొన్ని గంటల్లో రానుంది. అలాంటి వేళ.. ఏపీ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. : కొత్త ఏడాది ప్రారంభమైన కొన్ని రోజులకే.. అది కూడా సంక్రాంతి పండగకు కొన్ని గంటల ముందు మందుబాబులకు ఏపీ ఎక్సైజ్ శాఖ గట్టి షాక్ ఇచ్చింది. కొన్ని రకాల మద్యం బాటిల్స్‌పై రూ.10ల ధర పెంచింది. అన్ని సైజుల బాటిళ్లపై రూ.10 పెంచింది. అయితే కొన్ని బాటిళ్లను మాత్రం అందులో నుంచి మినహాయించింది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.99 (180 ఎం. ఎల్) ఇండియన్ మేడ్ ఫారన్ లిక్కర్ బీర్, వైన్, ఆర్‌టీడీలకు ఈ పెంపు వర్తించదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.అలాగే బార్లపై విధిస్తున్న అదనపు ఏఆర్‌ఈటీ తొలగింపును అంగీకరిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. బార్లు- షాపుల మధ్య ధరల సమానత్వమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రిటైలర్ మార్జిన్ సుమారు 1శాతం పెంచుతున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించింది.

## యూరియా ఏదయా?



**( ప్రతినిధి,నల్లగొండ) (పల్లె వెలుగు)**

యాసంగి సీజన్‌లో వరినాట్లు ముమ్మరవుతున్న దశలో యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్‌యాపీపలో బుక్ చేస్తే తప్ప యూరియా తీసుకునే వెసులుబాటు లేకపోవడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. పీఏసీఎవీసలు, మన గ్రోమోర్ కేంద్రాల్లో మాత్రమే యూరియా అందుబాటులో ఉంటుండడంతో రైతులకు సమృద్ధిగా లభించడం లేదు. యూరియా యాప్ బుకింగ్‌తో రైతుల అవస్థలునాట్ల సీజన్‌లో యూరియా కొరతతో అన్నదాతల ఇక్కట్లుఅమ్మకాలు తగ్గించేసిన ప్రైవేట్ డీలర్లు20,113 బస్తాల యూరి యా నిల్వలు ఉన్నట్లు యాప్‌లో సమాచారం యాసంగి సీజన్‌లో వరినాట్లు ముమ్మరవుతున్న దశలో యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్‌యాపీపలో బుక్ చేస్తే తప్ప యూరియా తీసుకునే వెసులుబాటు లేకపోవడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. పీఏసీఎవీసలు, మన గ్రోమోర్ కేంద్రాల్లో మాత్రమే యూరియా అందుబాటులో ఉంటుండడంతో రైతులకు సమృద్ధిగా లభించడం లేదు. ప్రైవేట్ డీలర్లు యూరియా విక్రయించడం లేదు. యాప్‌లో రైతులు నమోదు చేసే సమయంలో యూరియా నిల్వలను చూపకపోవడం, సొంత మండలాల్లోని ఏజెన్సీల్లో యూరియా నిల్వ లేకపోతే, సుదూర ప్రాంతాల్లోని ఏజెన్సీల్లో నిల్వలున్నట్లు చూపుతుండడంతో రైతులు యూరియా తెచ్చుకోలేని దుస్థితి నెలకొంది.యూరియా వినియోగాన్ని క్రమబద్ధీకరించడం, బ్లాక్ మార్కెట్‌ను నిరోధించడం, అవసరమైన మేరకే ఎరువుల వినియోగం ఉండేలా చూడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులో జిల్లాలో పలు ఇబ్బందులు తెరపైకి వస్తున్నాయి.

## భీమవరం కిటకిట

### ప్రాంతం చూసినా వాహనాలు ట్రాఫిక్

**భీమవరం క్రైం,జనవరి 12 (పల్లె వెలుగు):**

భీమవరంలో సంక్రాంతి పండుగ రెండు రోజులు ముందుగానే కనిపిస్తోంది. ఏ భీమవరంలో గంటల కొద్దీ ట్రాఫిక్‌లో నిలిచిన వాహనాలుగంటల తరబడి కదలని వాహనాలుట్రాఫిక్ పోలీసుల తీరుతో స్తంభించిన రాకపోకలు నరకం చూసిన వాహనదారులు..భీమవరంలో సంక్రాంతి పండుగ రెండు రోజులు ముందుగానే కనిపిస్తోంది. ఏ ప్రాంతం చూసినా వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నాయి. గంటల కొద్దీ వాహనాలు ఎటూ కదలడం లేదు. ఫలితంగా ప్రయాణికులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. ఎక్కువగా తెలంగాణ, కర్నాటక, తమిళనాడు వంటి ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాల రద్దీతో పట్టణం కిక్కిరిసిపోయింది. వాహనాలు ఎటూ వెళ్లలేని పరిస్థితుల్లో చాలా మంది ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకున్నారు. అటు ట్రాఫిక్ పోలీసులు అతి చేయడంతో రద్దీ మరింత పెరిగింది. అంబేద్కర్ సెంటర్‌లో వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి గరగపర్రు రోడ్డులోకి, గొల్లవానితిప్ప రోడ్డులోకి మళ్ళించడంతో రద్దీ మరింత పెరిగింది. వాహనాలన్నీ ఎక్కడికక్కడ ఇరుక్కుపోయాయి.

## తుది ఓటరు జాబితా విడుదల

- కరీంనగర్ నగర పాలక సంస్థ, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి
- కరీంనగర్‌లో 3,40,580 మంది ఓటర్లు
- మున్సిపాలిటీల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికం




## రోడ్లపై భోగి మంటలు నిషేధం

**జనవరి 12 (పల్లె వెలుగు)**

భోగి పండుగ సందర్భంగా నగరంలో రోడ్లపై మంటలు వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయడం నిషేధిస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రోడ్లపై భోగి మంటలు నిషేధంమంటల వల్ల తారు కరిగి రహదారులపై గోతులుప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయొద్దు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ విశాఖపట్నం, భోగి పండుగ సందర్భంగా నగరంలో రోడ్లపై మంటలు వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయడం నిషేధిస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
మంగళవారం 13-01-2026

## స్వామి వివేకానంద స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన

### -ఎంపీ బస్తిపాటి నాగరాజు




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



స్వామి వివేకానంద స్ఫూర్తితో సీ.ఎం చంద్రబాబు పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నగరంలోని రాజ్ విహార్ సర్కిల్ వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి పాణ్యం ఎం.ఎల్.ఎ గౌరు చరితా తో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు...యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో సెట్కూరు సీ.ఈ.ఓ డాక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## .ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది..ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన కురువ శ్వేతకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆయన పంచలింగాలలోని తన స్వగృహంలో అందజేశారు... శ్వేత గత కొద్ది రోజుల కిందట అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది..అనంతరం వైద్య ఖర్చుల కోసం ఎంపీ నాగరాజు ను సంప్రదించి, ఆయన సిఫార్సు తో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.1,16,553 మంజూరు అయ్యాయి...ఈ మేరకు లబ్దిదారురాలికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ, ఆపదలో ఉన్న వారికి సీ.ఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 12:

బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులతో సోమవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. మేరే పంచాయతీ మేరే దరోహర్ రూరల్ హెరిటేజ్ కార్యక్రమం పై జిల్లా అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రాచీన కళలు,ఆటలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రాచీన కట్టడాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,జాతరలు, సంప్రదాయ పండుగలు జరుగుతూ ఉంటాయని అధికారులు పేర్కొన్నారు ఈ నేపథ్యంలో వాటి గురించి ఈ నెల 17 నుండి 24వ తేదీ వరకు డాక్యుమెంటేషన్ రూపంలో అనగా ఫోటోలు,వీడియోలు తయారుచేసి వాటికి సంబంధించి నోట్లను తయారు చేసి గ్రామపంచాయతీ నిర్ణయ యాప్ నందు అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు అందరికీ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: గాడిలో పడ్డ రాష్ట్ర వ్యవస్థలు

**-రూ. 50 వేల కోట్ల పెన్షన్లతో కొత్త మైలురాయి.. 16 లక్షల ఉద్యోగాలే లక్ష్యం-పోలవరం పూర్తయితే దక్షిణ భారత్‌లోనే ఏపీ నంబర్ వన్: సీఎం చంద్రబాబు నాయుడు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో







విధ్వంసమైన వ్యవస్థలను చక్కదిద్ది, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు మళ్లించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. 2025 ఏడాది రాష్ట్రానికి మంచి ఫలితాలను ఇచ్చిందని, ప్రజల్లో పోయిన విశ్వాసాన్ని తిరిగి కల్పించగలిగామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.సంక్షేమంలో రికార్డు.. 'సూపర్ సిక్స్' దిశగా అడుగులురాష్ట్రం అప్పులు తీసుకోలేని క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమం మరియు అభివృద్ధిని వేగవంతం చేశామని సీఎం తెలిపారు. లి తల్లికి వందనం: 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ. లి స్త్రీశక్తి: మహిళలు 3.5 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు, దీనికోసం రూ.1,114 కోట్లు వెచ్చించాం. లి అన్నదాత సుఖీభవ: 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు అందజేశాం. లి దీపం 2.0: 2 కోట్ల గ్యాస్ సిలిండర్ల పంపిణీకి రూ.2,684 కోట్లు ఖర్చు చేశాం. లి సామాజిక పెన్షన్లు: ఏడాదిన్నర కాలంలో రూ.50 వేల కోట్ల పెన్షన్లు పంపిణీ చేసి సంక్షేమంలో సరికొత్త రికార్డు సృష్టించాం.జలవనరుల వినియోగం - పోలవరంపై స్పష్టత"పోలవరం ప్రాజెక్టు పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం మనతో పోటీ పడలేదు" అని సీఎం పేర్కొన్నారు. ఏటా 3 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా పోతోందని, పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను ఆదుకుని, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లిస్తున్నామని వివరించారు. లి నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు నీరు అందిస్తాం. లి గోదావరి జలాలను రెండు రాష్ట్రాలు సమర్థవంతంగా వాడుకోవచ్చు. లి రాబోయే పుష్కరాల నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం.పారిశ్రామిక ప్రగతి - ఐటీ హబ్‌గా విశాఖరాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని, దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం గర్వకారణమని చంద్రబాబు అన్నారు. లి పెట్టుబడులు: ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం. సీఐఐ ఒప్పందాలు సాకారమైతే 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. లి విశాఖ అభివృద్ధి: విశాఖలో గూగుల్ 15 బిలియన్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ మన సెంటిమెంట్, కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్ల సాయంతో దానిని కాపాడుకుంటాం. లి అమరావతి: త్వరలోనే అమరావతిలో 'క్వాంటం వ్యాలీ'కి పునాది వేస్తాం. ఆరు నెలల్లోనే క్వాంటం కంప్యూటర్ ఇక్కడి నుంచి పనిచేస్తుంది.విద్యుత్, నీటి నిల్వలురాష్ట్రంలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం 970 టీఎంసీల నీరు ఉందని, రాయలసీమలో కూడా పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేశామని సీఎం తెలిపారు. విద్యుత్ కొనుగోలు ధరలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, భవిష్యత్తులో యూనిట్ ధరను రూ.1.19 కి తీసుకువస్తామని వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టును కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## ప్రాణవాయువులాంటి హెల్మెట్‌ను విస్మరించొద్దు

### -డీఐజీ విక్రాంత్ పాటిల్

-కర్నూలులో ఘనంగా 37వ జాతీయ రోడు భద్రత మాసోత్సవాలు
-రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన బైక్ ర్యాలీ
-'నో హెల్మెట్ - నో పెట్రోల్' నిబంధన అమలు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి, విలువైన ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఐజీ, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం కర్నూలు రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ హెల్మెట్ అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ వాహనదారుల్లో స్ఫూర్తి నింపారు.కొండారెడ్డి బురుజు వద్ద ర్యాలీ ప్రారంభంస్థానిక కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డీఐజీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీమతి శాంత కుమారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్, కలెక్టరేట్ మీదుగా సి.క్యాంప్ సెంటర్ వరకు ఉత్సాహంగా సాగింది.హెల్మెట్ లేని ప్రయాణం.. కుటుంబానికి తీరని శోకంఈ సందర్భంగా డీఐజీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ..మరణాల రేటు: రోడ్డు ప్రమాదాల్లో జరుగుతున్న మరణాల్లో 60 నుండి 70 శాతం ద్విచక్ర వాహనదారులే ఉంటున్నారని, అందులోనూ తలకు గాయాలవ్వడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.బాధ్యతగా భావించండి: పోలీసులు జరిమానాలు విధిస్తారనే భయంతో కాకుండా, తమపై ఆధారపడిన కుటుంబాల భద్రతను కోరి బాధ్యతగా హెల్మెట్ ధరించాలని సూచించారు.నూతన నిబంధనలు: ప్రజల్లో మార్పు తెచ్చేందుకు పెట్రోల్ బంకుల వద్ద 'నో హెల్మెట్ నో పెట్రోల్' బ్యానర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు.చట్టం కన్నా ప్రాణం ముఖ్యంజిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం అనేది కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాదని, అది ఒక రక్షణ కవచమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, ఆర్టీవో ఇన్ చార్జ్ మల్లికార్జున, సిఐలు మన్సురుద్దీన్, మధుసుధన్ రావు, పార్థసారథి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ పోలీసులు మరియు వివిధ షోరూంల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ ప్రధానమంత్రి మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలి







నంద్యాల బ్యూరో. జనవరి 12 (పల్లె వెలుగు):

నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో పలు సమస్యలను స్పందన కార్యక్రమం లో కలెక్టర్ లేని కారణం గా అక్కడ ఉన్న అధికారులు అయిన డిఆర్ఓ కు జిల్లా ప్రధాన కార్యదర్శి జనతా వారధి కన్వీనర్ కశెట్టి చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కో కన్వీనర్ పసపుల రవీంద్ర, చాందిని, గోస్పాడు మండల అధ్యక్షులు తల్లారి మధు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బేక్కం నాగేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి కూరకు భరత్, జిల్లా కోశాధికారి పసపుల శివ సాయి, యూవ మోర్చా వంశీ, మల్లికార్జున వినతి పత్రాలు అందేశారు.వికలాంగుని పింక్షన్ కొరకు, సింగల్ ఉమెన్ సమస్య, భూ సమస్య, పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు, అన్ని జిల్లా కేంద్రాలలో దేశ ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని కూడా ఏర్పాటు చేయాలి అని అధికారులను కోరారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499

# సంఘమిత్ర కేంద్రానికి స్టీల్ ప్లేట్లు అందజేసిన లయన్స్ క్లబ్

**-స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నిర్వహణ.నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో**



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సంఘమిత్ర బాలుర ఆవాస గృహానికి నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 120 స్టీల్ ప్లేట్లు అందజేయడం జరిగింది. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, ఎ.ఎన్.సి. ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరు రవి ,మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ పాల్గొని 10 వేల రూపాయల విలువ చేసే 120 స్టీల్ ప్లేట్లు సంఘమిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంక్ కు విరాళంగా అందజేయడం జరిగింది. ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ సంఘమిత్ర సేవా కార్యక్రమాలను కొనియాడారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆత్మకూరు సుదర్శనం శెట్టి మనవడి వివాహ సందర్భంగా విరాళంగా ఇచ్చిన లక్ష రూపాయల తో ఈ సంవత్సరం లయన్స్ క్లబ్ తరఫున పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. సంఘమిత్ర ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ బ్యాంక్ నిర్వహిస్తున్నామని, ఫంక్షన్లకు స్టీల్ ప్లేట్లు ,గ్లాసులు ఉచితంగా వాడుకోవడానికి ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, కోశాధికారి అమిదేల జనార్ధన్, ఎ.ఎన్.సి. ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆత్మకూరు రవి,సంఘమిత్ర ఉపాధ్యక్షులు మహేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు కోశాధికారి సముద్రాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు రమణయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం





**-నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 21 అర్జీలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 21 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు.కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణ మూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేయండి -డీఐజీ విక్రాంత్ పాటిల్

**-జిల్లా పోలీస్ గ్రీవెన్స్ డే లో 72 వినతుల స్వీకరణ**

**-బాధితులకు భరోసా ఇచ్చిన జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, విచారణ జరిపి బాధితులకు చట్టపరంగా న్యాయం చేయాలని డీఐజీ, జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులతో డీఐజీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 72 ఫిర్యాదులు రాగా, వాటిలో మోసపూరిత పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో జరిగిన సైబర్ నేరాలు మరియు భూ వివాదాలకు సంబంధించిన వినతులు ఎక్కువగా ఉన్నాయి.ప్రధాన ఫిర్యాదులివే: లి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేశారని ఆదోనికి చెందిన నాగరాజు, ప్రకాష్ నగర్‌కు చెందిన మహిమ కుమార్ ఫిర్యాదు చేశారు. లి ఫేస్‌బుక్ పెట్టుబడి ప్రకటనలు చూసి రూ. 18,500 పోగొట్టుకున్నానని మించిన్ బజార్‌కు చెందిన నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. లి ప్లాట్లు ఇప్పిస్తామని నమ్మించి నగదు వసూలు చేసిన వ్యక్తులపై, భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు విన్నవించారు.అనంతరం డీఐజీ మాట్లాడుతూ, వచ్చిన ఫిర్యాదులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు శివ శంకర్, శ్రీనివాస నాయక్, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల సంప్రదాయాల పండుగ సంక్రాంతి–ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జనవరి12 పల్లెవెలుగు

పట్టణ పరిధిలోని ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే కొండయ్య సంప్ర దాయ దుస్తుల్లో హాజరయ్యారు. అని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన సంక్రాంతి సంబరాల్లో సంప్ర దాయ దుస్తుల్లో హాజరయ్యారు. ఈక్రమంలో మహిళ లు ముగ్గులు, హరిదాసు కీర్తనలు, భోగి మంటల సందడి, గాలి పటాలతో నిర్వహించిన వేడుకలను చూసి ఆనందించారు. అలాగే పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎద్దుల బండిఎక్కి హుషా రు పరిచారు. అలాగే ఇటీవల ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌సిప్ –2026 పోటీల్లో రాణించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ దానియేల్ జోసఫ్, డిఈ రఘురాం, వైస్‌చైర్మన్ సుబ్బయ్య, పట్టణ అధ్యక్షు లు సురేష్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# లక్ష్యసాధనలో వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి: జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు

**-కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా వివేకానంద జయంతి**

**-ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

యువత లక్ష్యసాధనలో స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఆసుపత్రిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెథాలజీ హెచ్.ఓ.డి డా. బాలేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శైలజా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శహనాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాస్ బుక్స్ పంపిణీ పారదర్శకంగా జరగాలి

**ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పి.వి ఐ రాజుకలసపాడు,**



జనవరి 12 (పల్లె వెలుగు)

ప్రభుత్వం చేపట్టిన పాస్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఎలాంటి అవకతవకలు లేకుండా, పూర్తిగా పారదర్శకంగా, ప్రజలకు నిజంగా ఉపయోగపడే రీతిలో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.వి ఐ రాజు స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన కలసపాడు మండలం ఎమ్మార్వో మధురవాణిని కలిసి, పట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీలో రైతులు, భూమి యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల హక్కులను కాపాడటమే ప్రభుత్వ బాధ్యత అని, భూమి హక్కులకు సంబంధించిన అంశాల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుందని పి.వి ఐ రాజు అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సందేహాలకు వెంటనే పరిష్కారం చూపితేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మధురవాణి స్పందిస్తూ, పట్టాదార్ పాస్‌బుక్స్ పంపిణీ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# సోషల్ మీడియా కో కన్వీనర్ చంటిని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

గూడూరు పల్లెవెలుగు జనవరి 12



గూడూరు నగర పంచాయతీకి చెందిన వైసీపీ సోషల్ మీడియా అర్బన్ కో కన్వీనర్ తెలుగు చంటి బైపాస్ సర్జరీ జరిగిందని ఫోన్లో తెలుగు గంగాధర్ ద్వారా తెలుసుకున్న కోడుమూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే జెరదొడ్డి సుధాకర్ గూడూరు లోని చంటి నివాసానికి చేరుకుని పరామర్శించి ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఆయన వెంట గూడూరు నగర వైస్ చైర్మన్ పిఎన్ .అస్లాం గారు రెండవ వైస్ చైర్మన్ గోనెగండ్ల బోయ లక్ష్మన్న కౌన్సిలర్ ఖలీల్ భాష కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పత్తి రంగడు వైసిపి నాయకులు చికెన్ వలి హబీబ్ పాముల రంగన్న పైగేరి మాధవరావు సయ్యద్ ఖయ్యుం ముల్ల బాషా మధు చిన్న పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
మంగళవారం 13-01-2026

# స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 20 మంది యువకులు పాల్గొని రక్త దానం చేయడం జరిగిందని భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ పేర్కొన్నారు . నంద్యాల మున్సిపల్ పార్కులోని ఆయుష్ యోగా కేంద్రంలో శ్రీ వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం నందు ఆయుష్ యోగా నిర్వాహకులు ఆనంద్ గురూజీ, భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరాకు వీరాంజనేయ ప్రసాద్, జెట్టి వెంకటేశ్వర్లు, దస్తగిరి, కండి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు . వివేకానంద స్ఫూర్తితో రక్తదానం చేసిన 20 మందికి 12 వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్ ఆర్థిక సహాయంతో టీ షర్టులు మరియు జీవీ మాల్ వారి 10% డిస్కౌంట్ కూపన్ అందజేయడం జరిగింది.

# కన్నుల పండుగలా సాగిన ఎరుకల స్వామి ఆరాధన అలరించిన మహిళల కోలాటం

**దొర్నిపాడు జనవరి 12 పల్లె వెలుగు న్యూస్**



మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోనికోటలో శ్రీ భవాని సమేత సిద్దేశ్వర స్వామి వారి ఆలయ సమీపమున ఆది అల్లూరి ఎరుకల స్వామి సిద్ధి పొంది ఉన్నారు, ఆయన ఆరాధన సందర్భంగా గ్రామంలో కోలాటం భజన పోటీలు అన్నదాన కార్యక్రమాలను ఆది కల్లూరి ఎరుకల స్వామికమిటీ సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామివారి ఆరాధన కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు, వివిధ గ్రామాల నుండి 9 కోలాట టీములు పోటీల్లో పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపోటీల్లో గెలుపొందిన కోలాట కళాకారులకు మొదటి బహుమతి 10000 రూపాయలు రెండవ బహుమతి 6000 మూడో బహుమతి 4000 రూపాయలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు సోమవారం రాత్రి కోలాటం పూసిన తర్వాత భజన కార్యక్రమాలు రాత్రి 9 నుండి ప్రారంభమవుతాయన్నారు స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు గ్రామ ప్రజలకు వందనాలు కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు, ఆరాధన సందర్భంగా ఏర్పాటుచేసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలైన వారికి ఎస్సై శ్రీకాంత్ బహుమతులను అందజేస్తున్నట్లు యూత్ కమిటీ సభ్యులు యనమల తేజ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# గూడూరు గ్రంథాలయం లో స్వామి వివేకానంద జయంతి

**గూడూరు పల్లెవెలుగు జనవరి 12**



గూడూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కవిత బాయి ఆద్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద భారత దేశ ఆధ్యాత్మిక కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఆధ్యాత్మిక శక్తి అని ఆయన సందేశాలను ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ఆచారిస్తూ గొప్ప వ్యక్తిత్వం తో ఎదిగారని, భారత దేశ యువత ఆయన ఆదర్శంగా తీసుకొని ఎదగాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాతి కవిత బాయి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# రేపు టిడ్కో లబ్దిదారులకు గృహాల అప్పగింత

## నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**-239, 240, 241 బ్లాకుల్లో 144 గృహాలు సిద్ధం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జగన్నాథగట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను లబ్దిదారులకు మంగళవారం అప్పగించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం ఆయన టిడ్కో గృహాల్లో పూర్తైన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన పేద కుటుంబాలకు పక్కా గృహాలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎన్టీఆర్ కాలనీలో 976 టిడ్కో గృహాలు అప్పగించాల్సి ఉండగా, వాటిలో తొలి దశలో ఇప్పటికే 187 గృహాలు లబ్దిదారులకు అందించామని, ప్రస్తుతం 239, 240, 241 బ్లాకుల్లో 144 గృహాలను అప్పగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా గృహాల అప్పగింత జరగనున్నట్లు తెలిపారు.టిడ్కో గృహాల నిర్మాణాలు అత్యుత్తమ నాణ్యతతో, కొత్త సాంకేతికతతో చేపట్టినట్లు తెలిపారు. రవాణా సౌకర్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు ఇప్పటికే కల్పించామని చెప్పారు. లబ్దిదారులు వెంటనే ఇళ్లలో నివాసం ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన గృహాలను కూడా పనులు పూర్తయ్యే క్రమంలో దశలవారీగా అప్పగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, టిడ్కో అధికారులు పెంచలయ్య, మధు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కడప జిల్లా అట్లూరులో భారీ బహుమతులతో క్రికెట్ టోర్నమెంట్







**బద్వేల్ జనవరి 12 ( పల్లె వెలుగు)**

వైయస్సార్ కడప జిల్లా, అట్లూరు మండలంలోని సీఎం గ్రౌండ్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బిజి వేముల వీరారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను అట్లూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అట్లూరు, గోపవరం సబ్ ఇన్‌స్పెక్టర్లు నాగ కీర్తన, శ్రీకాంత్ రెడ్డి హాజరై క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇప్పటికే 32 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు.ఫైనల్ విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు.మొదటి బహుమతి: రూ.3,11,116 అట్లూరు మండల టీడీపీ అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్ రెడ్డిరెండో బహుమతి: రూ.2,11,110 ఎన్నారై పి. రాజశేఖర్ రెడ్డిమూడో బహుమతి: రూ.1,11,116 బోవిల్ల విష్ణువర్ధన్ రెడ్డిఅలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా, డీసీఎంఎస్ చైర్మన్‌గా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్‌గా సేవలందించిన దివంగత నేత పాపుదిప్పు పిచ్చిరెడ్డి జ్ఞాపకార్థం మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు టూ వీలర్ అందజేయనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్లు తెలిపారు.ఈ టోర్నమెంట్ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, సంక్రాంతి సంబరాలకు మరింత శోభను తీసుకువస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# రంగ వల్లులతో సంక్రాంతి శోభ –విశ్వ హిందూ పరిషత్






**విశ్వ హిందూ పరిషత్ మాతృ శక్తి విభాగం**

**నంద్యాల బ్యూరో జనవరి 12 (పల్లె వెలుగు ):**

నంద్యాల వారి ఆధ్వర్యంలో టేక్కే మార్కెట్ యార్డు నందు సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 92 మంది మహిళలు ముగ్గులు వేశారు. విజేతలైనటువంటి వారికి మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడో బహుమతి 2000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లెల్ల శ్రీదేవి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబరు, కంభం సుధా రెడ్డి స్కూల్ అసిస్టెంట్ మరియు న్యాయ నిర్ణేతగా డాక్టర్ లలితా సరస్వతి – జిల్లా మాతృశక్తి సహ సంయోజిక, కంభం సుధారెడ్డి వ్యవహరించారు. సఖి జువెలరీ అధినేత నరేంద్ర పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు.వినూత్నంగా మహిళలచే కోలాట నృత్య ప్రదర్శన అత్యద్భుతంగా నిర్వహించామని విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కాల్వ శేష సాయి మురళీధర్ రెడ్డి ,సిరిగిరి కృష్ణ, నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భరత్ కుమార్, పాల్గొన్నారు.

మంగళవారం 13-01-2026

పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499




# ఆదోని గడ్డ.. ఇసు(కా)సురుల అడ్డ!












**-ఉచిత ఇసుక పాలసీకి 'చోటా' నేతల తూట్లు**

**-రీచ్ నుంచి టౌన్ వరకు అన్నీ వసూళ్లే.. లారీకి రూ. 4వేల వరకు అదనపు బాదుడు**

**-ప్రముఖ హోటల్ (యజమానికి) వేదికగా 'కప్పం' దందా.. అధికారుల మౌనంపై విమర్శలు**

ఆదోని (పల్లె వెలుగు):
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఉచిత ఇసుక పాలసీ' ఆదోని నియోజకవర్గంలో అక్రమార్కుల పాలిట వరంగా మారింది. గత ప్రభుత్వ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించగా, ఇక్కడి కొందరు 'చోటా' నాయకులు ప్రభుత్వ ఆశయాలకే తూట్లు పొడుస్తున్నారు. అధికారుల అండదండలతో అనుమతులు లేని ఇసుక దందాను యథేచ్ఛగా సాగిస్తూ సామాన్యుడి సొంత ఇంటి కలను భారంగా మారుస్తున్నారు.హోటల్ వేదికగా కప్పం వసూళు !ఆదోని పట్టణంలో ఇసుక దందా ఓ వ్యవస్థీకృత నేరంగా మారింది. పట్టణంలోని ఓ ప్రముఖ హోటల్ యజమాని కేంద్రంగా ఈ వసూళ్ల పర్వం సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణానికి చేరే ప్రతి లారీ ఇసుకపై సదరు వ్యక్తికి రూ. 1000 నుండి రూ. 1500 వరకు కప్పం చెల్లించాల్సిందేనని, లేదంటే లారీలు తిరగనిచ్చే పరిస్థితి లేదని లారీ యజమానులు లబోదిబోమంటున్నారు. ప్రతిరోజూ 80 నుండి 100 లారీలు వస్తుండటంతో, రోజుకు లక్షల్లో అక్రమ వసూళ్లు జరుగుతున్నట్లు సమాచారం. రీచ్‌ల్లోనూ దోపిడీయే.ప్రభుత్వ నిబంధనల ప్రకారం టన్నుకు రూ. 40 చొప్పున 20 టన్నుల లారీకి కేవలం రూ. 800 లోడింగ్ చార్జీలు ఉండాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. రీచ్ వద్ద ఒక్కో లారీకి రూ. 3000 నుండి రూ. 4000 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. తుంగభద్ర నది నుంచి యథేచ్ఛగా ఇసుకను తరలించి, అక్రమ డంపులు ఏర్పాటు చేసి ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ. 3500 నుండి రూ. 4500 వరకు విక్రయిస్తున్నారు. ఫలితంగా వినియోగదారుడు ఒక లారీ ఇసుక కోసం రూ. 15 వేల నుండి రూ. 20 వేల వరకు వెచ్చించాల్సి వస్తోంది.అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా?ఇంత బాహాటంగా దోపిడీ జరుగుతున్నా



సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక 'మామూళ్ల' మత్తు ఉందనే విమర్శలు బలంగా ఉన్నాయి. కూటమి నాయకుల అండ చూసుకుని కొందరు చేస్తున్న ఈ దందా పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని, భవన నిర్మాణ రంగాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైలం మల్లన్న హుండీల లెక్కింపు









పల్లె వెలుగు
శ్రీశైలం..శ్రీశైల మహా క్షేత్రంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,72,50,251/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 21 రోజులలో సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 158 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 11 కేజీల 460 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 1570 యుఎస్‌ఏ డాలర్లు, 180 యు.ఎ.ఇ దిర్హామ్స్, 1- కువైట్ దినార్, 5 - సౌదీరియాల్స్, 17 - సింగపూర్ డాలర్లు, 10 కెనడా డాలర్లు, 65 - ఇంగ్లాండు ఫౌండ్స్ , 11 - మలేషియా రింగిట్స్, 12510 - ఓమన్ బైసా, 50 - ఆస్ట్రేలియా డాలర్లు, 8 ఈరోస్, 5 ఐర్లాండ్, 1500 మయన్మార్, 10,000 - ఫ్రాన్స్ , 50 ఫిలిప్పీన్ , 2000 వియత్నామ్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి. రమణ, చిట్టిబొట్ల భరద్వాజ శర్మ, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
చేతివృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈరోజు నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి చేతి వృత్తిదారుల సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికై డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల కింద చేతి వృత్తి దారులు అందరికీ వర్తింప చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆదరణ పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తులు తీసుకొని ఎంపికైన చేతి వృత్తిదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు అని తెలిపారు. తిరిగి ఆదరణ 3 పథకం కింద బీసీ కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం 18 రకాల చేతి వృత్తిదారులకు విశ్వకర్మ యోజన పథకం కింద వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి రుణాలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటికీ సక్రమంగా అమలు కాలేదని , అందుకే ఈ కింది డిమాండ్స్ పై చేతి వృత్తిదారుల ను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి చేతి వృత్తిదారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర సమితి తరపున 12-1-2026 న రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలు సమర్పించారు. డిమాండ్స్ 1. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తిదారులు అందరికీ తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు .2.ఆదరణ పథకం కింద ఆన్లైన్ కింద ఎంపిక చేసిన వారందరికీ సబ్సిడీ రుణాలను సొంత పూచి కత్తుతో మంజూరు చేయాలి. అర్హులైన పేద చేతివృత్తిదారులందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని అన్నారు.3.విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణ పొందిన వారికి, పేద సాధారణ వృత్తి దారులందరికీ "విశ్వకర్మ" యోచన పథకం కింద శిక్షణ ఇచ్చే రుణాలు మంజూరు చేయాలని తెలిపారు.4.చేతివృతి దారులందరికీ 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సబ్సిడీని వర్తింపచేసి అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్. హరి, సూర్యప్రతాప్ నాయుడు, మహిళా జిల్లా సమైక్యరాలు లక్ష్మీదేవి మరియు వృత్తిదారులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



నందవరం పల్లె వెలుగు జనవరి 12
స్థానిక మండల కేంద్రమైన నందవరంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నందు 163 వ స్వామి వివేకానంద జయంతి ని విశ్వహిందూ పరిషత్ మంత్రాలయం ప్రఖండ కార్యదర్శి బెలగల్ జగదీష్ సోమవారం ముందుగా స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవి త చరిత్రను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద చిన్న వయసులోనే పాఠశాల నందు చాలా వినయంగా ఉండేవారు అన్నారు. విద్యాబోధన అందించే ఉపాధ్యాయులు విద్యార్థులను మీరు పెద్దయ్యాక ఏమి అవుతారని అడిగితే స్వామి వివేకానంద నేను గుర్రపు బండి నడుపుతా అన్నారు. అందరూ పాఠశాల నందు ఎగతాళిగా స్వామిని వెక్కిరించారు. అందుకు స్వామి అందరికీ సమాధానం ఒకే రీతిగా భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు గుర్రపు రథోత్సవాన్ని నడిపాడు కాబట్టి నేను కూడా ఆ విధంగా ఉంటానని తెలియపరిచాడు. ఇవే కాకుండా స్వామి వివేకానంద భారతదేశ గొప్ప చరిత్రను విదేశాలలో తెలిపి విదేశీయులను భారతదేశ సంస్కృతి సంప్రదాయాల వైపు మళ్ళించారని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు భారతదేశం విదేశీయుల్లో గొప్ప దేశంగా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ గోరక్ష ప్రముఖ గోవర్ధన్ నాయుడు, ప్రఖండ బజరంగ్దళ్ ఒంటెద్దు రాముడు, ఖండా కార్యదర్శి జిముకల రవికుమార్, ఉపాధ్యక్షులు చుక్క విరేష్, చాకలి మునిస్వామి, గోరక్ష ప్రముఖ తోట రమేష్, సహకార దర్శి జముకల గణేష్, ఉప్పర రమేష్,కండ బజరంగ్దళ్ సంయోజక్ వినోద్, సహసంయోజక్ తెలుగు పవన్ కుమార్, బసవరాజు,లక్ష్మన్న, బద్రీనాథ్ గౌడ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీలపైన చర్యలు తీసుకోండి కౌన్సిలర్ లలితమ్మ





ఆదోని (పల్లె వెలుగు):
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ అమరావతి నగర్ కాలనీలో గత రెండు నెలలుగా బూడిద వర్షం కురుస్తుందోని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఈరోజు ఆదోని సబ్ కలెక్టర్ గారిని మరియు మున్సిపల్ కమిషనర్ కృష్ణ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ దాదాపు 35సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఏర్పాటు చేసిన అమరావతి నగర్ కాలనీలో గత రెండు నెలలుగా చుట్టూ ఉన్న ఫ్యాక్టరీల నుండి వచ్చే బూడిద వల్ల విపరీతమైన వాయు కాలుష్యము అవడమే కాకుండా ఇల్లలోకి బూడిద చేరడమే కాకుండా అమరావతి నగర్ ప్రజలు ఆ వాయు కాలుష్యమయిన బూడిదను పీల్చడమువల్ల శ్వాస సంబంధమైన రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.రోజువారి వాడకానికి నిల్వ ఉంచుకున్న నీటిలో కూడా ఈ బూడిద కలిసి చర్మ సంబంధమైన వ్యాధులు పెరిగిపోతున్నాయని లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశు రాం, రియాజ్, శ్రీనివాసులు, నాగేష్ పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి.**




ఆదోని(పల్లె వెలుగు):
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేసి, డిజిటలైజేషన్ ద్వారా ప్రతి కార్యకర్తకు గుర్తింపు కార్డు అందించడం లక్ష్యమన్నారు.సమావేశంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, 2029 ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
మంగళవారం 13-01-2026

# ముున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

**సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు**



**కేసముద్రం, జనవరి 12(పల్లె వెలుగు):**
మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కమిషనర్ టి. శ్రీనివాస రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ కార్మికులకు చెల్లించడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రతి నెల వేతనాలు చెల్లించకపోవడం వల్ల గత నాలుగు నెలలుగా వేతనాలు రాక మున్సిపల్ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులు పండుగ ముందు పస్తులు ఉండవలసి వస్తుందని, తక్షణమే సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టవుతున్న ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్, వల్లందాస్ అనిల్, వీరన్న, కృష్ణ, సుంచు రవి, తాటి వెంకన్న, కె.ప్రమోద్, లింగాడపు యాకయ్య, దుర్గం మరియమ్మ, సత్యమ్మ, కొంగర కవిత, తేళ్ల సుజాత, యాకమ్మ, లక్ష్మి, అశోక్, ఈదునూరి ప్రభాకర్, బి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బిపిఎల్ క్రికెట్ పోటీలు

**బొల్లంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్**

**వెల్దండ జనవరి 12 పల్లె వెలుగు**



మండలంలోని ఉమ్మడి బొల్లంపల్లి గ్రామపంచాయతీలో సంక్రాంతి సందర్భంగా సోమవారం క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ,పుట్ట రాజేష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి, స్నేహ భావాన్ని, నాయకత్వ లక్షణాలను.. పెంపొందించి పోరాట పటిమను పెంచుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్,మాజీ సర్పంచ్ ఉప్పు అపర్ణ తిరుమలరావు,వెల్దండ మండల ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు అల్వాల్ యాదవ్, మాజీ అధ్యక్షులు రాజు నాయక్, ఎండి అలీ, నాయకులు కొర్ర శివ నాయక్, వెంకట్ రావు,ఎనుముల సురవర్ధన్ రెడ్డి, జగదీశ్వర్, మహేష్, నర్యా నాయక్ ,కొమ్ము రవి, సంతోష్ నాయక్, రామాంజనేయులు, ఆర్గనైజర్స్ సుమన్ నాయక్, వినోద్ నాయక్, క్రీడాకారులు ఏకుల శీను, పవన్, నేనావత్ లక్ష్మణ్ నాయక్, పకాడి మహేష్, వినోద్ కుమార్ , పలువురు క్రీడాకారు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**వెల్దండ జనవరి 12 పల్లె వెలుగు దినపత్రిక:**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వెల్దండ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన వందమంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తానని చెప్పిన వివేకానందుని మాట మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ.. ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రేణిగుంట్ల శ్రీకాంత్,చరణ్, అభిలాష్, స్వామి, శివ, మణికంఠ, చరణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు











**పల్లె వెలుగు శ్రీశైలం**
మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని పంచాహ్నిక దీక్షతో నిర్వహించపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఈ రోజు ప్రారంభమయ్యాయి. ఏడు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 18వ తేదీతో ముగియనున్నాయి.లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారికి విశేషార్చనలు, మహాశక్తిస్వరూపిణి అయిన శ్రీ భ్రమరాంబాదేవిఅమ్మవారికి ప్రత్యేక పూజలు, ,నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు,జపాలు, పారాయణలు నిర్వహించబడుతున్నాయి.ఉదయం 9.15 గంటల నుంచి ఆలయప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమ శాస్త్రానుసారం జరిపించబడ్డాయి. **యాగశాల ప్రవేశం :** ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాధికారి, శ్రీ ఎం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఎ.వి. రమణ, శ్రీ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, స్థానాచార్యులు ( అధ్యాపక), అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు. **వేదస్వస్తి :** యాగశాల ప్రవేశం చేసిన వెంటనే లోకక్షేమాన్నికాంక్షిస్తూ వేదపండితులు వేదపఠనతో వేదస్వస్తి నిర్వహించారు. **శివసంకల్పం :** వేదస్వస్తి తరువాత దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురువాలని, దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పారు. **గణపతిపూజ :** సంకల్పపఠనం తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను చేయడం జరిగింది. **చండీశ్వరపూజ :** గణపతిపూజ తరువాత



శివ సంచార దేవతలలో ఒకరైన చండీశ్వరునికి విశేషపూజ జరిపించ బడింది. ఈ చండీశ్వరుడు స్వామివారి బ్రహ్మోత్సవ ఏర్పాటు చేస్తూ ఉత్సవాలను నిర్వహిస్తాడని చెప్పబడుతోంది. **కంకణపూజ ,కంకణ ధారణ :** చండీశ్వర అర్చన తరువాత కంకణాలకు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అధికారులు, అర్చకస్వాములు, స్థానాచార్యులు కంకణాలను ధరించారు. **ఋత్విగ్వరణం :** కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యాలను నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు. **అఖండదీప స్థాపన :** తరువాత అఖండ దీపస్థాపన, వాస్తుపూజ, వాస్తు హోమం జరిపించబడ్డాయి.వాస్తు హోమం తరువాత మండపారాధన, పంచావరణార్చన, ప్రధాన కలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. **సాయంకాలం కార్యక్రమాలుఅంకురార్పణ :** ఈ రోజు సాయంకాలం అంకురార్పణ జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత ప్రదేశంలోని మట్టిని సేకరించి సంప్రదాయబద్ధంగా యాగశాలకు తీసుకువస్తారు. తరువాత ఈ మట్టిని 9 పాలికలలో ( మూకుళ్లలో) నింపి దాంట్లో నవధ్యానాలు పోసి ఆ మట్టిని మొలకెత్తించేపనిని ప్రారంభిస్తారు. ఈ పాలికలలో రోజు నీరు పోసి నవధ్యానాలు పచ్చగా మొలకెత్తేలా చేస్తారు. ఈ విధంగా అంకురాలను ఆరోరింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు. **ధ్వజారోహణ :** అంకురార్పణ తరువాత జరిగే ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఆలయప్రాంగణంలోని



ప్రధాన ధ్వజస్తంభం మీద పతావిష్కరణ చేయడమే "ధ్వజారోహణ". ఈ కార్యక్రమములో ఒక కొత్తవస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని, అష్టమంగళ చిత్రాలను చిత్రీకరిస్తారు. దీన్నే 'నందిధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన తాడును సిద్ధం చేస్తారు.ఈ నంది ధ్వజపటాన్ని ఊరేగింపుగా, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, చండీశ్వరస్వామి సమక్షములో పూజాదికాలను నిర్వహిస్తారు.ధ్వజారోహణలో భాగంగానే భేరీపూజ, కూడా నిర్వహించబడుతుంది. ఈ భేరీపూజలో డోలు వాద్యానికి పూజాదికాలు జరుగుతాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు.చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ నంది పతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి రోజూ విధివిధానంగా వారికి నివేదన సమర్పిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలలో సకల దేవతలు క్షేత్రములోనే ఉంటూ ఉత్సవాలను తిలకిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటున్నాయి. **రేపటి కార్యక్రమాలు** ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా రేపు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, చండీశ్వరపూజ, మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, రుద్రహోమం, సాయంకాల నిత్యహవనాలు జపాలు, పారాయణలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.ఈ ఉత్సవాలలో భాగంగా రేపు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ ఊరేగింపు జరిపించబడుతుంది.

# పోరుమామిళ్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవల లక్ష్యంతో 'అభిరాం హాస్పిటల్' ప్రారంభం

**పోరుమామిళ్ల జనవరి 12 (పల్లె వెలుగు)**



పోరుమామిళ్ల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అభిరాం హాస్పిటల్ (చిన్నపిల్లల, గర్భిణీ మరియు స్త్రీల హాస్పిటల్) ను ఈ రోజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి పాల్గొని, హాస్పిటల్ నిర్వాహకులు డా. పి. సుధీర్ కుమార్, డా. జి. ప్రత్యూష లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ, అభిరాం హాస్పిటల్ ప్రారంభం ద్వారా పోరుమామిళ్లతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, మహిళలకు అవసరమైన ప్రత్యేక వైద్య సేవలు ఈ హాస్పిటల్ ద్వారా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా అభిరాం హాస్పిటల్ సేవలు విస్తరించాలని ఆకాంక్షించారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించండి





**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 183 అర్జీలు, పిజిఆర్ఎస్ లో 328 దరఖాస్తుల స్వీకరణ.జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా వినతులను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓతో పాటు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సంబంధించిన 183 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా వినతుల పట్ల ప్రత్యేక దృష్టిసారించి వాటిని త్వరితగతిన నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అర్జీలు పరిష్కారంలో బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా నిర్ణీత గడువులోగా అర్జీల పరిష్కారం పై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అర్జీల పరిష్కార విషయంలో ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని సదరు విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అర్జీదారులకు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారణ దిశగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా రీఓపెన్ అర్జీలను సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి విషయాన్ని పూర్తిగా తెలుసుకొని అర్జీని పరిష్కరిస్తామన్న నమ్మకాన్ని వారికి కలిగించాలన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా స్వీకరించిన 183 అర్జీలలో అడంగల్ సవరణకు సంబంధించి 52, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి 47, అసైన్డ్ మరియు భూ ఆక్రమణకు సంబంధించి 32, రెవెన్యూ-కోర్టు విచారణలకు సంబంధించి 16, సర్వే/రీసర్వేకు సంబంధించిన సమస్యలు 31, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి 5 దరఖాస్తులు, అందాయన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలుమహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన స్మశానవాటికలో కంపచెట్లతో నిండిపోవడంతో పాటు మధ్యలో వాగు ఉండడం వల్ల స్మశానవాటికకు వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని అందుకు వాటిని తొలగించి వంతెన నిర్మించగలరని డిఆర్ఓ అర్జీ సమర్పించారు.మహానంది మండలం, గాజులపల్లె గ్రామానికి చెందిన రహమత్ బీ తన భర్త అనారోగ్యంతో మరణించినందువల్ల వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ డిఆర్ఓకు అర్జీ సమర్పించారు.కొలిమిగుండ్ల మండలం, తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన తిరుమలగారి కొండయ్యకు గ్రామంలో సర్వే నెం.234/2లో 0.50 ఎకరాలు ఎన్హెచ్ రహదారికి పోవడం జరిగిందని అందుకు సంబంధించిన నష్టపరిహారాన్ని ఇప్పించగలరిని డిఆర్ఓకు దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 328 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 68 ఫిర్యాదులు




**విచారణ జరిపి ఫిర్యాదిదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ . యుగంధర్ బాబు సోమవారం ( 12-01-2026) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదుదారుల నుండి 68 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ స్వయంగా మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదులు పరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు,సివిల్ తగాదాలు, మొదలగునవి ఉన్నాయి. ఫిర్యాదులలో కొన్ని.... 1).బండిఆత్మకూరు మండలం భోజనం గ్రామం పరిధిలోని సర్వే నంబర్ 359/బి1 భూమి విక్రయ ఒప్పందం ప్రకారం 1,50,000/-రూపాయలు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయకుండా పరమటూరు గ్రామానికి చెందిన రామ మద్దిలేటి, రంగస్వామి ,మధు శ్రీధర్ ,బాల మద్దిలేటి, ఎల్లయ్య మరికొందరు మోసం చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాల స్టేట్ బ్యాంక్ కాలనీకి చెందిన వెంకట నాగేశ్వర్ రెడ్డి అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).ప్రాస్పరస్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సాఫ్ట్వేర్ డెవలపర్ గా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నా వద్ద నుండి బోజుగు.కిషోర్ నాలుగు లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినాడని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన దేవా సంతోష్ కుమార్ అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).వారసత్వరీత్యా నాకు వచ్చిన భూమిలో నేను ఇల్లు కట్టుకొనుచుండగా చౌడేశ్వరయ్య అనే వ్యక్తి గొడవ పడుతూ కబ్జా చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని నంద్యాలకు చెందిన వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.




# హేతుబద్ధమైన అభ్యుదయవాది స్వామి వివేకానంద

**ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు సిహెచ్ నాగరాజ్**

హోళగుంద పల్లె వెలుగు జనవరి12

హేతుబద్ధమైన అభ్యుదయ భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకనంద అని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక సీజనల్ హాస్టల్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవ వేడుకలను విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ను ముద్దుగా నరేంద్రనాథ్ దత్త, నరేంద్రుడు అని కూడా పిలిచేవారు, కోల్కత్తాలో విశ్వనాధ్ దత్త ,భువనేశ్వర్ దేవి దంపతులకు, 1863 జనవరి 12న సోమవారం జన్మించారు, మనం జరుపుకునే రోజు కూడా సోమవారం కావడం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.నిద్ర, కోపం, భయం, అలసట, సోమరితనం, ఏరోజు పనులు ఆరోజు చేసుకోకపోవడం వల్ల మనిషి నాశనానికి గురవుతాడని ధైర్యంగా ముందుకెళ్లి నిబద్ధతభవంతో ఏ పనినైనా పూర్తిచేయాలని యువతకు సూచించిన మహానుభావుడు వివేకానంద అన్నారు మనల్ని ఎప్పుడూ రెండు వెంటాడుతుంటాయని , మర్చిపోవాల్సిన విషయాలను గుర్తుంచుకోవడం, గుర్తించుకోవాల్సిన విషయాలను మర్చిపోవడం , మళ్లీ మన గురించి మనం గొప్పగా చెప్పుకోవడం కాదు సమాజం మమ్మల్ని గుర్తించి మన గురించి మాట్లాడే విధంగా మనం ఎదగాలని యువతకు ధైర్యం కల్పించిన మహోన్నతుడే స్వామి వివేకానందుడు అని కొనియాడారు విద్యార్థిని విద్యార్థులు స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు, అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , సోహెబ్ దుర్గయ్య సీజనల్ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖలో ఉద్యోగం పర్మినెంట్ చేయాలని కలెక్టర్కు వినతి

వెల్దండ జనవరి 12 పల్లె వెలుగు దినపత్రిక:

మండల పరిధిలో గ్రామానికి చెందిన పప్పాల వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖలో ఉద్యోగం పర్మినెంట్ చేయాలని కోరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. 2011లో వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ బేస్ కింద పనిచేస్తూ.. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై వికలాంగుడిగా మారడం జరిగింది. ఈ విషయంపై ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు తీరు ప్రకారం 2018 నుండి కల్వకుర్తి ఏడిఈ విద్యుత్ శాఖలో ఆఫీస్ సబార్డినేటుగా విధులు నిర్వహిస్తున్నారు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని, తనను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.



# శ్రీవివేకవర్ధినిలో స్వామి వివేకానంద జయంతి

కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక):

కేసముద్రం మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం, తత్వాలు, యువతకు ఆయన ఇచ్చిన సందేశాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానందునికి ఘనంగా నివాళు లర్పించారు.



# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి అల్వాల్ యాదవ్

వెల్దండ జనవరి 12 పల్లె వెలుగు దినపత్రిక:

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని వెల్దండ మండల ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు అల్వాల్ యాదవ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు ప్రోత్సాహకంగా తన వంతుగా రూ. 5 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు ఉప్పు తిరుమలరావు, పుట్ట రాజేష్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు వడ్త్యావత్ దన్ సింగ్ నాయక్, బి అంజయ్య, వావిళ్ళ మల్లయ్య, సందీప్ , విద్యార్థి నాయకుడు సంతోష్ నాయక్ నేనావత్ శంకర్ నాయక్, ఉప్పు రమేష్ రావు, మధు యాదవ్, క్రీడాకారులు లస్కర్ వెంకటేష్, వినోద్ కుమార్, చొప్పరి శివకుమార్,కానుగుల సందీప్, కార్తీక్ కుమార్, క్రీడాకారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం దృష్ట్యా డివైడర్ వెడల్పు తగ్గించి నిర్మించాలి

.కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక):

కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న 66 ఫీట్ల వెడల్పు రోడ్డు మధ్యలో డివైడర్ వెడల్పు తగ్గించి నిర్మించాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివారపు శ్రీధర్ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సలహాదారు వేం. నరేందర్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్న విషయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నగర అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించే ఏ కార్యక్రమమైనా స్వాగతిస్తామని తెలిపారు. కేసముద్రం పట్టణంలో ప్రస్తుతం చేపడుతున్న 66 ఫీట్ల రోడ్డు వెడల్పు పనుల కారణంగా పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతూ, అనేక మంది చిరు వ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయే పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజా అవసరాల కోసం ప్రస్తుతం ప్రతిపాదించిన రోడ్డు డిజైన్లో డివైడర్ వెడల్పు అధికంగా ఉండటం వల్ల రహదారి ఇరుకుగా మారి, వ్యాపారాలు, పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, అందువల్ల 66 ఫీట్ల రోడ్డులోనే డివైడర్ వెడల్పును తగ్గించి ఏర్పాటు చేయాలని, 66 ఫీట్ల పరిమితిలోనే అండర్ డ్రైనేజీ పనులను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్పులు చేయడం వల్ల ప్రజల ఇళ్లకు, వ్యాపారాలకు నష్టం తక్కువగా ఉండటంతో పాటు పట్టణ రవాణా సౌలభ్యం కూడా మెరుగవుతుందని, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా పరిశీలించాలని కోరారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
మంగళవారం 13-01-2026

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత



వెల్దండ జనవరి 12 పల్లె వెలుగు దినపత్రిక:
నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించు బిపిఎల్ బొల్లంపల్లి ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నందున.. చల్లపల్లి క్రికెట్ క్రీడాకారులకు ఆ గ్రామ యువ నాయకుడు కొమ్ము భాస్కర్ జెర్సీలను అందజేశారు. గ్రామాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించాలని ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు విజయ్, రాజ్ కుమార్, మనోహర్, నవీన్, సిద్దు , వంశీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి



.కేసముద్రం, జనవరి 12(పల్లె వెలుగు):
స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కేసముద్రం పట్టణ కేంద్రంలో వివేకానంద సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయాలన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్క భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలి. ఇలాంటి వారు వంద మంది ఉన్నా చాలు ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, భోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు రామడుగు వెంకటాచారి, గాంతి వెంకట్ రెడ్డి, ఓలం వీరభద్రం, మండల ఉపాధ్యక్షురాలు చంద్రకళ, మంగిశెట్టి నాగయ్య, మహమ్మద్ ఖాసిం, బానోత్ సంపత్, సింగంశెట్టి మధుకర్, విహెచ్పి మండల అధ్యక్షులు కంచు సురేందర్, బొల్లోజు వీరన్న, జంగిటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్యనాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిదడ్డమే లక్ష్యం–సర్పంచ్ రవి నాయక్



కేసముద్రం, జనవరి 12(పల్లె వెలుగు):



బిచ్యనాయక్ తండా గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ వాంకుడోత్ రవినాయక్ హామీనిచ్చారు. సోమవారం బిచ్య నాయక్ తండ గ్రామ పంచాయతీలో మొదటి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో చదువుకున్న యువ నాయకుడు అధికారంలోకి వస్తే గ్రామాభివృద్ధి ఖచ్చితంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతివీరన్న, వార్డ్ సభ్యులు బాధవత్ మంగీలాల్, ఆంగోత్ శ్రీదేవిసంతోష్, గుగులోత్ రాజేష్, భూక్య నరేష్, లకావత్ కవితసుమన్, సెక్రటరీ నాగార్జున, ప్రభుత్వ అధికారులు, పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జేఎన్టీయూఏ క్రీడలు ఆల్ రౌండ్ ఛాంపియన్ కైవసం చేసుకున్న ఆర్జీఎం

పాణ్యం,జనవరి,12 పల్లె వెలుగు :
మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న 13వ జేఎన్టీయూఏ అంతర కళాశాలల క్రీడలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ క్రీడల్లో ఆల్ రౌండ్ ఛాంపియన్ ను ఆర్ జీ ఎం కళాశాల కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జయ చంద్ర ప్రసాద్ తెలిపారు. పురుషుల విభాగంలో ఫుట్బాల్లో ఆర్జీఎం విన్నర్ గా, తిరుపతి ఎస్ వి ఈ సి రన్నర్గా నిలిచాయి. బాస్కెట్బాల్ లో ఎన్.బి.కె.ఆర్ విన్నర్, ఆర్ జి యం రన్నర్, బాల్ బ్యాడ్మింటన్ శాంతిరం ఇంజనీరింగ్ కళాశాల విన్నర్, ఎన్.బి.కె.ఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ జె ఎన్ టి యు అనంతపురం, యెన్ బి కే ఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ డబుల్ జేఎన్టీయూఏ అనంతపురం విన్నర్, ఎన్బికెఆర్,, వాకాడు రన్నర్, హ్యాండ్ బాల్ జేఎన్టీయూ పులివెందుల విన్నర్ ఆర్ జి యం రన్నర్, కబడ్డీ ఆర్జీఎం విన్నర్, ఎన్బికెఆర్ తిరుపతి రన్నర్, బ్యాడ్మింటన్ సింగల్ ఏసిఈఎం ఆదిత్య మదనపల్లి విన్నర్, ఎస్ వి సి ఈ టి చిత్తూరు రన్నర్, బ్యాడ్మింటన్ డబుల్స్ పిబిఆర్ విశ్వోదయ కావలి విన్నర్, ఎస్ వి సి ఈ టి చిత్తూర్ రన్నర్, వాలీబాల్ పిబిఆర్ కావలి విన్నర్, విశ్వం మదనపల్లి రన్నర్ గా నిలిచినట్లు తెలిపారు మహిళా విభాగంలో వాలీబాల్ ఎస్ వి సి ఈ టి తిరుపతి విన్నర్ , జేఎన్టీయూఏ అనంతపురం రన్నర్, బాల్ బ్యాడ్మింటన్ ఎన్.బి.కె.ఆర్ తిరుపతి విన్నర్, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల రన్నర్, బాస్కెట్బాల్ ఆర్ జి యం విన్నర్, పివిఆర్ కావలి రన్నర్, త్రోబాల్ ఆర్జీఎం విన్నర్, జేఎన్టీయూ తిరుపతి రన్నర్, రగ్బీ ఆర్ జి యం విన్నర్, ఎన్.బి.కె.ఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ సింగల్ విన్నర్ జేఎన్టీయూఏ అనంతపురం, ఎన్బికేఆర్ తిరుపతి రన్నర్, టేబుల్ టెన్నిస్ డబుల్ జేఎన్టీయూఏ విన్నర్, గీతాంజలి నెల్లూరు రన్నర్, బ్యాడ్మింటన్ సింగల్ జి పి ఆర్ కర్నూల్ విన్నర్, కే




యం యం ఐ టి తిరుపతి రన్నర్, బ్యాడ్మింటన్ డబుల్ ఎస్ వి ఈ సి తిరుపతి, జేఎన్టీయూఏ రన్నర్, హ్యాండ్ బాల్ ఆర్జియం విన్నర్, ఎన్బికెఆర్ తిరుపతి రన్నర్ గా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు జేఎన్టీయూఏ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ నారాయణరెడ్డి, ఆర్ జి యం ప్రిన్సిపల్ డాక్టర్ జయ చంద్ర ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ చేతులమీదుగా షీల్డులు, పతకాలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ నిర్వాహకులు రవిశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, పీడీలు వెంకటేష్, చంద్రారెడ్డి వివిధ కళాశాలల పిఈటిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పత్రికా ప్రకటనఅక్షర ఆంధ్ర కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**రక్షరాస్యుల సర్వే, వాలంటీర్ వ్యవస్థ, ఎఫ్ ఎల్ ఎన్ ఏ పరీక్షలపై సమీక్ష.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
అక్షరాస్యత సాధనలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్ లను సూచించారు. సోమవారం సాయంత్రం ఏపీ సచివాలయం నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమ పురోగతిపై ప్రిన్సిపల్ సెక్రటరీ వయోజన విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ భాష గారితో కలిసి "అక్షరాంధ్ర" పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని ఎన్ఐసి వీసీ హాల్ నుంచి.. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తో పాటు వయోజన విద్య నోడల్ అధికారి




భాస్కర్ రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిరక్షరాస్యుల సర్వే, వాలంటీర్ల సర్వే, లెర్నింగ్ సెంటర్ల నిర్వహణ, సెంటర్లలో బోధన జరుగుతున్న ఫోటోగ్రాఫ్‌లు తదితర



అంశాలను సమగ్రంగా సమీక్షించారు. అక్షరాస్యత సాధనలో ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణపై కూడా సూచనలు చేశారు.

# వైసిపి హయాంలో ఎత్తిపోతలో దొంగలు పడ్డారు

**-రిసాగు,తాగునీరు అందించిన ఘనత కూటమిదే**
**-గడ్డం నారాయణరెడ్డి విమర్శలు హాస్యస్పదం**
**-మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు**

నందవరం పల్లె వెలుగు జనవరి 12
వైసీపీ ప్రభుత్వం హాయంలో ఎత్తిపోతలలో దొంగలు పడ్డారని నందవరం మండలం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్ తెలిపారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు గడ్డం నారాయణరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడడం పద్ధతి కాదన్నారు.గ్రామాలకు న్యాయం చేయలేని నాయకులు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిని నిందిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. సాగు, త్రాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని వారు కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు .రైతులకు నమ్మకద్రోహి చంద్రబాబు కాదు,జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.ఆర్డీఎస్ నిర్మాణానికి 2017 సంవత్సరంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి 2వేల కోట్ల రూపాయలను అనుమతి తీసుకువస్తే, వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ నిధులు రాకుండా అడ్డుకొని రాయలసీమకు ద్రోహం చేశారన్నారు.మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి మంత్రాలయం నుండి కర్నూలుకు రైల్వే లైను నిర్మాణాలు చేపడితే వైసీపీ ప్రభుత్వం దాని నాశనం చేసిందన్నారు.రాష్ట్రానికి, నియోజక వర్గానికి నిజమైన ద్రోహి జగన్ అని తెలిపారు.వారి హయాంలో పత్తి పంటకు గిట్టుబాటుకు ధర రాక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 7వేల రూపాయల ధర తగ్గకుండా పత్తి కూటమి ప్రభుత్వం కొందన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో మండలంలో ఎత్తిపోతల పథకం నిర్వియమైందన్నారు.ఎత్తు పోతల పథకాల దగ్గర మోటర్లు,వైర్లను దొంగలు విచ్చలవిడిగా ఎత్తికెళ్ళి రైతులకు నీరు అందించడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటి మరమ్మతలను చేపట్టి రైతులకు నీరు అందించిన సంగతి గడ్డం నారాయణరెడ్డికి కనిపించదని విమర్శించారు. గ్రామాలలో త్రాగునీరు లేక ప్రజలు అవస్థలు పడ్డారు, చాలా గ్రామాలలో పైప్లైన్ నిర్మించి త్రాగునీరు అందించామని తెలిపారు.



మండలం,నియోజకవర్గ అభివృద్ధి ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.కేసులకు భయపడి రేవంత్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మద్దతుగా ఉన్నారని నారాయణరెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు.అక్రమ సంపాదన కేసులో జైలు జీవితాన్ని గడిపి ఆ కేసుల నుండి బయట పడాలని మీ నాయకుడు రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసారని గుర్తు చేశారు.వైసీపీ బూటకపు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆయన తెలిపారు.

# కేసముద్రం మున్సిపాలిటీ మొత్తం ఓటర్లు 15,945

కేసముద్రం, జనవరి 12(పల్లె వెలుగు):
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల తుది జాబితాను సోమవారం కమిషనర్ టి. శ్రీనివాసరావు ప్రకటించారు. మొత్తం 15945 మంది ఓటర్లు ఉండగా పురుషులు 7754, స్త్రీలు 8191 మంది ఉన్నారు. మొత్తం 16 వార్డులుగా విభజించగా అత్యధికంగా 15వ వార్డులో 1404 మంది ఓటర్లు, అత్యల్పంగా 14వ వార్డులో 839 మంది ఓటర్లున్నారు. ఇటీవల ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాల మేరకు తుది జాబితాను సోమవారం ప్రకటించారు.



మంగళవారం 13-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా స్థాయిలో

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 12**

పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఇన్చార్జులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్లమెంట్ సమన్వయకర్త, పార్టీ రాష్ట్ర స్థాయి రాజుజ, జజుజ సభ్యులు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం పార్టీ ప్రియతమ నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయడం. నిర్ణీత గడువులో కమిటీల ఏర్పాటు పూర్తి చేసి, వాటిని డిజిటలైజేషన్ చేయడం ద్వారా ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు కార్డు అందించి, పార్టీ వ్యవస్థలో వారికి స్పష్టమైన గుర్తింపు, బాధ్యత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించబడింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి , జిల్లా అబ్జర్వర్ గంగుల ప్రభాకర్ రెడ్డి , నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి , జోనల్ ఇన్చార్జ్ శ్రీ చల్లా మధుసూదన్ , ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి , పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక , ఆదోని మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి , ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి , పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కంగాటి శ్రీదేవమ్మ , ఆలూరు నియోజకవర్గ యువ నాయకులు చంద్రశేఖర్ , కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ , శాసన మండలి సభ్యులు మధుసూదన్ , బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి , చేనేత జిల్లా అధ్యక్షులు







యం.కె. శివప్రసాద్ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్ తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదని, ఇది ప్రజల నమ్మకం, ప్రజల ఆశయాలపై నిలబడి నడుస్తున్న ఉద్యమమని అన్నారు. పార్టీ స్థాపన నాటి నుంచి గ్రామస్థాయి కార్యకర్త నుంచి అగ్ర నాయకత్వం వరకు అందరూ అంకితభావంతో పనిచేయడం వల్లే పార్టీ ప్రజల్లో అపారమైన విశ్వసనీయతను సంపాదించుకుందని తెలిపారు. పార్టీ అధ్యక్షులు వై,యస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం, దృఢమైన నాయకత్వంతోనే ఈ రోజు సంస్థాగత నిర్మాణానికి ఇంత ప్రాధాన్యం లభిస్తోందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీల నిర్మాణం పూర్తయితేనే పార్టీ మరింత బలపడుతుందని, ప్రతి కార్యకర్తకు పార్టీ వ్యవస్థలో బాధ్యతతో కూడిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల డిజిటలైజేషన్ ద్వారా ప్రతి కార్యకర్త వివరాలు పార్టీ అధికారిక రికార్డుల్లో నమోదు అవుతాయని, దీని ద్వారా గుర్తింపు కార్డులు అందించడంతో పాటు భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా సాగుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్షంపై అక్రమ కేసులు, రాజకీయ వేధింపులు కొనసాగుతున్నప్పటికీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. జగనన్న పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త యొక్క బాధ్యత అని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలు ఐక్యంగా, క్రమశిక్షణతో ప్రజల మధ్య నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అందరూ అంకితభావంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన జిల్లా నాయకత్వానికి, నియోజకవర్గ ఇన్చార్జులు, సమన్వయకర్తలు, పార్టీ శ్రేణులందరికీ బుట్టా రేణుక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**-కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.**

**మహబూబాబాద్, జనవరి 12(నంది పత్రిక):**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సి, ఎస్టి, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర






వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ జిల్లాలో 2 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం అయ్యగారిపల్లిలో ఒక్కటి, మహబూబాబాద్ నియోజకవర్గం బొద్దుగొండలో ఒక్కటి మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పనులు మొదలు అయ్యాయని, మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ జోన్‌గా రాజధాని అమరావతి

**అమరావతి బ్యూరో పల్లె వెలుగు దినపత్రిక:**



రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రతిపక్షం, అధికారపక్షం రెండూ అమరావతి అంశాన్ని వివాదాస్పదం చేస్తున్నారని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలోనూ జగన్ అమరావతిని వివాదాస్పదం చేశారని, ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలోనూ తాజాగా వివాదాస్పదం చేస్తున్నారని చెప్పారు. మరోవైపు అధికార పక్షం కూడా రాజధానికి భూములిచ్చిన రైతులకు పూర్తి స్థాయిలో ప్లాట్లు కేటాయించకుండా, రెండవ దశ భూ సమీకరణకు వెళ్లడాన్ని తప్పుబట్టారు. రాజధాని విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించడం లేదన్నారు. పిపిపి జిఓను భోగి మంటల్లో దహనం చేయాలివైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటు వారికి కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 590, 847 ఉత్తర్వుల ప్రతులను ఈ నెల 14న నిర్వహించే భోగి మంటల్లో దహనం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఎవరి ప్రయోజనాల కోసమని ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణ అందని ద్రాక్షగా మార్చడం సరైంది కాదన్నారు. ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి-ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్, జనవరి 12(పల్లె వెలుగు):**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. సోమవారం అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలకు పంపి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సోమవారం వివిధ విభాగాలకు చెందిన మొత్తం (66) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయన్నారు. బూర్గు పాడు గ్రామానికి చెందిన కొందరు రైతులు బూర్గుపాడు చెరువు అలుగు నుండి ఉయ్యాలవాడ చెరువుకు వెళ్లే గొలుసు కట్టు కాలువను అక్రమంగా ధ్వంసం చేసి కాలువ భూమిని కబ్జా చేశారని, న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. బానోతు మహేష్ అనే బొల్లెపల్లి గ్రామ సర్పంచ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం లేదని కావున తమ గ్రామానికి పంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరారు. చిన్న వంగర గ్రామానికి చెందిన మహిళ గత పది సంవత్సరాల నుండి ఇప్పటి వరకు ధరణిలో కలిగిన సాంకేతిక కారణాల వలన ఎల్ పి ఎస్ ల్యాండ్ పట్టాదారు పాసుబుక్ రాలేదని, తనకు పట్టాదారు పాసు బుక్ మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం యాదగిరి, వెల్ఫేర్ అధికారిని సబిత, మెప్మా ప్రాజెక్ట్, సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు గ్రీటింగ్ కార్డ్స్ వరం



**వెల్దండ జనవరి 12 పల్లె వెలుగు దినపత్రిక:**

మండల కేంద్రంలో గృహ జ్యోతి వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా చొక్కన్న పల్లి గ్రామంలో గ్రీటింగ్ కార్డులు అందజేసినట్లు ఏ.డీ.ఈ శంకరయ్య, ఇంచార్జ్ ఏఈ జానకి రామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన గృహ జ్యోతి పథకాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగం చేసుకోవాలని తెలియజేస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ జ్యోతి లబ్ధిదారులకు గ్రీటింగ్ కార్డులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, లైన్మెన్ లక్ష్మణ్, లైన్ ఇన్స్పెక్టర్ లస్కర్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి,రాఘవ రెడ్డి, నాయకులు తాండ్ర బాలు, సాయి రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఈదులపల్లి శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలతోనే మానవీయ విలువలు

**పల్లె వెలుగు దినపత్రిక:**



మంత్రి కొల్లు రవీంద్ర ముగిసిన విజయవాడ పుస్తక మహోత్సవంప్రజాశక్తి విజయవాడ అర్బన్ : అతివేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి మౌలికమైన మానవీయ విలువలు జోడించాలంటే అది పుస్తకాల వల్లనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 36వ విజయవాడ పుస్తకమహోత్సవం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా పుస్తక మహోత్సవ సంఘ అధ్యక్షులు టి.మనోహర్ నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కొల్లు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. వ్యక్తులలో నైతిక విలువలు కాపాడడంలో పుస్తకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పుస్తక పఠనాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. పుస్తకాలను భద్రపరిచేందుకు ఒక ప్రామాణిక వ్యవస్థను రూపొందించి, దాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అందరూ కలిసి కృషి చేయాలన్నారు. తాను మొదటి ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు తిరిగి కోలుకోవడానికీ, జీవితంలో మళ్లీ విజయం సాధించడానికీ పుస్తక పఠనం ఎంతో దోహదపడిందన్నారు. విజయవాడను పుస్తక రాజధానిగా అభివర్ణించారు. ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో పుస్తకం ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు. వినూత్న సాంకేతిక ఆవిష్కరణలకు మూలాలు పుస్తకాలలోనే ఉన్నాయన్నారు. పుస్తకం తప్ప మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితులు వచ్చినా ఆశ్చర్యం లేదన్నారు. అమ్మతో ఉండే అనుబంధం, నచ్చిన పుస్తకంతో ఉండే అనుబంధం ఎప్పటికీ పాతబడవన్నారు. ఈగిల్స్ డీజీ రవికృష్ణ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద నుంచి నేర్చుకోవాల్సిన అనేక అంశాలలో పుస్తక ప్రియత్వం కూడా ముఖ్యమైనదన్నారు. బాల్యంలోనే పుస్తకాలు చదివే అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ సంచాలకులు కృష్ణమోహన్ మాట్లాడుతూ.. అనేక తరాల జ్ఞాన సంపదను భావి తరాలకు అందించడంలో పుస్తకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

మంగళవారం 13-01-2026


## అదనపు భూ సేకరణ తగదు చేబ్రోలు మండల రైతులు నిరసన



**గుంటూరు జనవరి 12(నంది పత్రిక):**
రాజధాని అభివృద్ధిలో భాగంగా ఐదు జిల్లాల పరిధిలో నిర్మిస్తున్న అవుటర్ రింగ్ రోడ్డు (ఒఆర్ఆర్) వల్ల తమ భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ గుంటూరు జిల్లా చేబ్రోలు మండల రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లారు. నారా కోడూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులను టిడిపి కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. వ్యవసాయం మీద ఆధారపడిన ఎకరం, రెండు ఎకరాలు కలిగిన కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, రోడ్డు పక్కన ఉన్న 600 నుంచి 700 ఎకరాల భూమిని తీసుకునేందుకు నోటిఫికేషన్ ఇచ్చారని, ఖరీదైనపొలాలు రింగ్ రోడ్డులో పోతే మా జీవితాలు రోడ్డున పడతాయని వాపోయారు. భూ సేకరణలో బఫర్ జోన్ తొలగించాలని కోరారు. అమరావతి ఒఆర్ఆర్ నిర్మాణం కోసం కావలసినంత వరకు మాత్రమే భూములను ఇస్తామని, అదనంగా సేకరించడం తగదని తెలిపారు. అదనంగా భూసేకరణ చేయవద్దని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతి పత్రం అందజేశారు. తొలుత 140 ఎకరాలు కావాలని అధికారులు చెప్పారని, ఇప్పుడు 630 ఎకరాలు కావాలని అనధికారికంగా భూ సేకరణ చేస్తున్నారని వివరించారు. ఒఆర్ఆర్ కోసం అదనంగా భూములు సేకరిస్తే తాము ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి సహకరించబోమని తేల్చి చెప్పారు. రైతులకు అర్థమయ్యే రీతిలో అధికారులు పూర్తి సమాచారాన్ని ఇవ్వడం లేదని, పూర్తి సమాచారం అందే వరకు తాము ఎలాంటి పరిస్థితుల్లో భూ సేకరణకు సహకరించబోమని తెలిపారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఐలు అభ్యర్థులుగా ఎస్ఆర్పి, అంకయ్య నామినేషన్లు



**విజయవాడ, జనవరి-12 (పల్లె వెలుగు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అభ్యర్థులు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 13న జరిగే ఎన్నికల్లో పోటీకి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ (ఎస్ఆర్పి), సత్తు అంకయ్య తమ నామినేషన్లను కౌన్సిల్ సెక్రటరీ పద్మావతికి అందజేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన వందలాది మంది న్యాయవాదుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ రాష్ట్రంలో న్యాయవాదుల సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేస్తున్నామని, భవిష్యత్తులోనూ ఆ పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమస్యలలో ఉన్న న్యాయవాదులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారికి సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంగర కుమార్, నెల్లూరి మాధవరావు, ఐలు వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ నాయకులు బి.వి.రమణారెడ్డి, ఐలు పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాస్‌రావు, రాష్ట్ర నాయకులు వి.రాజారత్నం, వి.కోటేశ్వరరావు, ఆలూరి సుధాకర్ రావు, డి.వెంకటస్వామి, కె.మునిస్వామి, ఎస్.రమేష్ బాబు, వై.రమేష్, పి.సురేష్ కుమార్, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గన్నారు.

## అబద్ధాలతో 'జగన్ బెల్స్' ప్రచారం మంత్రి కొలుసు పార్థసారది

**అమరావతి బ్యూరో జనవరి-12 (పల్లె వెలుగు):**
అబద్ధాలను ప్రచారం చేయడంలో గతంలో 'గోబెల్స్' పేరు ఉండేదని, ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బృందం తీరు చూస్తుంటే 'జగన్ బెల్స్' అని పిలవాల్సి వస్తుందని పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి విమర్శించారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని, ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని విషం చిమ్ముతోందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.


# పిసిపిఎన్డిటి యాక్ట్ పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

**పోలీస్, మెడికల్ సంబంధిత విభాగాలు నిత్యం తనిఖీలు నిర్వహించాలి.ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**




**కేసముద్రం, జనవరి 12(నంది పత్రిక):**
గర్భస్త పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి సమావేశం సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కమిటీ ఛైర్మన్ డాక్టర్ రవి రాథోడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో హాజరై మాట్లాడుతూ మహబూబాబాద్ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఎంటిపి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం వంటి విషయాలపైన ఆవేదన వ్యక్తం చేస్తూ, అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని, ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని, పిహెచ్‌సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, స్వయం సహాయక బృందాలకు క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహన ప్రచారం నిర్వహించాలని, అక్రమంగా యాక్ట్ ను ఉల్లంఘించిన వారిపై జరిమానాలు, కేసులు నమోదు చేయాలని సూచించారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, డీఎస్పీ తిరుపతిరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098, డయల్ 100 కి తెలియజేయాలన్నారు. ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు జిల్లాలో రిజిస్టర్ కానీ సెంటర్లను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిపిఆర్ఓ పి.రాజేంద్ర ప్రసాద్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె.ప్రసాద్, రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు స్వాహా చేసిన డాక్టర్లలు





**కోసిగి, జనవరి-12 (పల్లె వెలుగు):**
పల్లె ప్రజానీకానికి, మరియు,గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే వైద్య సేవలు అందించాలని అందరికీ అందుబాటులో ఉండేందుకు కోసిగిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద 50 లక్షలు నిధులు కేటాయిస్తే ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి పరచకుండా స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఐ= మనోజ్ కుమార్,ఐ= రంజిత్, నజీర్ స్థానంలో వచ్చిన డాక్టర్ రాజ కిరిటి గారు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను గుట్టు చప్పుడు కాకుండా స్వాహా చేశారని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి నుంచి నిధులు రికవరీ చేయాలని ,వీధుల నుంచి తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుదర్శన్ , కోసిగి మండల కార్యదర్శి గోపాలు, ఆదోని మండల కార్యదర్శి కల్లుబావి రాజు ఏపీ రైతు సంఘం నాయకులు తాయన్న తదితరులు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కోసిగి మండలంలో దాదాపు 30 గ్రామాల ప్రజలకు ఇటువంటి చిన్నచిన్నఅనారోగ్య సమస్యలు ఎదురైతే దగ్గరలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ప్రధమ చికిత్సచేయించు కుంటున్నారు. ఎక్కువ సంఖ్యలో గర్భిణీ స్త్రీలు కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాలు జరుగుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో కేంద్రాన్ని ఏమాత్రం అభివృద్ధి పరచకుండా తల్లి బిడ్డలను సురక్షితమైన ప్రాంతంలో ఉంచకుండా శిథిల వ్యవస్థకు చేరుకున్నటువంటి రూములలో ఉంచుతున్నారని గదులకు వెంటిలేటర్స్ లేకపోవడంతో విపరీతమైనటువంటి దోమలు చలిగాలులు ఇతర జంతువులు ప్రవేశించి తల్లి బిడ్డలపై దాడులు చేస్తున్నప్పటికీ అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులతో కోసిగి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని మరమ్మతులు చేసి మెరుగైన వైద్యులు సేవలు అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోసిగి మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అధికారులకు హెచ్చరించారు.

# సంక్షేమంతోపాటు సంతోషం అందించడమే లక్ష్యం



**జనవరి-12 (పల్లె వెలుగు):**
అయితా బత్తుల ఆనందరావు అన్నారు. ఉప్పలగుప్తంరాష్ట్ర ప్రజలకు సంక్షేమంతోపాటు, సంతోషాన్ని అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఎస్.యానం ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో మూడు రోజులపాటు నిర్వహించే సంక్రాంతి సంబరాలకు అన్ని ఏర్పాట్లను సోమ వారం ఆయన పరిశీలించారు. అనంతరం బీచ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్.యానం బీచ్‌లో గత ఏడాది మూడు రోజులపాటు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది సంక్రాంతి సంబరాలను అదే స్ఫూర్తితో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్. యానం గ్రామం నుంచి బీచ్‌కు వచ్చే వారికోసం ఉచితంగా పూర్తిస్థాయిలో ఆటోల సౌకర్యం ఏర్పాటు చేశామని, ఆటోలు 24 గంటలు గ్రామం నుంచి బీచ్ వరకు తిరుగుతాయని తెలిపారు. బీచ్‌లో సిసి కెమెరాలతో పాటు తాగునీటి, మరుగుదొడ్ల సదుపాయాన్ని కల్పించామన్నారు. ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా డ్రోన్‌ల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. సంక్రాంతి సంబరాల్లో సినీ నటులు, జబర్దస్త్ టీములతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, ఎఎంసి మాజీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు దంగేటి చిట్టిబాబు, పలచోళ్ల పద్మనాభం, అయితాబత్తుల రాజశేఖర్, చీకట్ల శ్రీను, చిలుకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఎల్వి-సి 62 ప్రయోగం విఫలం



-సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) :
తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి సోమవారం ప్రయోగించిన పిఎస్ఎల్వి-సి 62 రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఉదయం 10.18 గంటలకు నింగిలోకి దూసుకెళ్లిన ఈ రాకెట్ సిగల్ మూడో దశలో మాయమైంది. దీంతో, ప్రయోగం విఫలమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అధికారులు ప్రకటించారు. నాలుగు దశలుగా రూపొందించిన ఈ రాకెట్ ఘన ఇంధనంతో పనిచేసే మొదటి దశ, ద్రవ ఇంధనంతో కూడిన రెండో దశ సమర్థవంతంగా పూర్తి చేసుకుంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# కోడి పందేలకు రె'ఢీ'

**జనవరి-12 (పల్లె వెలుగు):**
ఎక్కడికక్కడ భారీ ఏర్పాటు హైకోర్టు ఆదేశాలు అమలయ్యేనా?-యంత్రాంగం : సంక్రాంతి ఉత్సవాల పేరుతో కోడి పందేల నిర్వహణకు భారీగా బరులను ఏర్పాటు చేస్తున్నారు. అధికార పార్టీ నేతల ముఖ్య అనుచరులు కొందరు ఇందుకు సంబంధించిన పనుల్లో నిమగమయ్యారు. బహిరంగంగా ఈ తంతంగం నడుస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తునారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఏపి జూద నిరోధక చట్టం-1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లను, ఎస్‌పిలను హైకోర్టు ఆదేశించినా నిర్వాహకులు బరితెగిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో సంప్రదాయం పేరుతో సంక్రాంతి రోజుల్లో కోడి పందేలు నిర్వహించడం, పండగ మూడు రోజులు కోట్లాది రూపాయలు బెట్టింగ్‌ల రూపంలో చేతులు మారడం ఏటా పరిపాటైంది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్వాహకులు ఈ ఏడాదీ ఎక్కడికక్కడ బరులు, రాత్రి వేళల్లోనూ పందేలు నిర్వహించడానికి ఫ్లడ్ లైట్లు, అందరికీ కనిపించేలా గ్యాలరీలు, ఎల్‌ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కోడిపందేలతోపాటూ గుండాట, పేకాట శిబిరాలను, బరి వద్దే విందు, మద్యం ఏర్పాటుకు నిర్వాహకులు ఇప్పటికే వేలం పాట నిర్వహించినట్లు సమాచారం. బరుల వద్ద కార్ల పార్కింగ్‌తోపాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు.కాకినాడ జిల్లా తాళ్లరేవు, పిఠాపురం, జగ్గంపేట, తుని మండలాలు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐ.పోలవరం, కాట్రేనికోన, పి.గన్నవరం, మామిడికుదురు, కొత్తపేట మండలాలు, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు, దేవరపల్లి, గోపాలపురం, పెరవళి, మండపేట, అనపర్తి, రాయవరం మండలాల్లో విఐపి బరులను సిద్ధం చేస్తున్నారు. రాజకీయ నాయకులతోపాటూ సినీతారలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు పంపినట్టు సమాచారం. మూడు రోజుల పాటు బరి వద్దే ఆహారం, మద్యం స్టాల్ ఏర్పాటుకు బరిని బట్టి రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ వేలం పాట వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో టిడిపి, జనసేన పార్టీలు వేర్వేరుగా బరులను ఏర్పాటు చేస్తున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో చిన్న, పెద్ద బరులు సుమారు 400 ఏర్పాటు చేస్తున్నారు. పాలకొల్లు, ఆకివీడు, తణుకు, జంగారెడ్డిగూడెం, తాడేపల్లిగూడెం, చేబ్రోలు, నూజివీడు, పెదవేగి వంటి ప్రాంతాల్లో భారీ బరుల ఏర్పాటవుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో కొన్ని భారీ బరులకు ఎమ్మెల్యేల ఆశీసులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడి, పెదపూడి అడ్డరోడ్డు వద్ద కోడి పందేల బరులు సిద్ధం చేశారు. పందెం రాయుళ్లను ఆకట్టుకునేందుకు ఎక్కువ ముసుగు పందెం గెలిచిన వారికి మోటార్ సైకిల్ బహుమతిగా ఇస్తామని నిర్వాహకులు ప్రకటించారు. గన్నవరం-నూజివీడు సరిహద్దుల్లో 28 ఎకరాల్లో కోట్లు ఖర్చు పెట్టి హైటెక్ బరులు సిద్ధం చేస్తున్నారు. అవనిగడ్డ, మోపిదేవి, ఘంటసాల, చల్లపల్లి, కోడూరు, నాగాలంక మండలాల్లో పందేల నిర్వహణకు ఏర్పాటు



జరుగుతున్నాయి. మోపిదేవిలో 216 జాతీయ రహదారి పక్కనే సిద్ధం చేస్తున్నారు. అవనిగడ్డలో ప్రధాన జాతీయ రహదారి, మామిడి తోటలు, నదీ తీర గ్రామాల్లో బరుల ఏర్పాటులో నిర్వాహకులు బిజీగా ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర సమీపంలో జాతీయ రహదారి పక్కన ఓ అధికార పార్టీ నాయకుడు భారీ స్థాయిలో కోడి పందేల నిర్వహణకు ఒకేచోట మూడు బరులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే తన ఖాళీ పొలంలో మట్టి తోలించి, నీళ్ల చల్లి రోలర్‌తో చదును చేయించారు. ఈ బరుల చుట్టూ ఇనుప కంచెతో, కర్రలతో ఫెన్సింగ్ పనులు చకచకా జరుగుతున్నాయి. ఏడాది క్రితం వైసిపిని వీడి టిడిపిలో చేరిన ఆ నాయకుడు సంక్రాంతి సమయంలో కోడి పందేలు, పేకాట, జూద క్రీడలు నిర్వహణలో దిట్టని పలువురు అంటున్నారు. గండేపల్లి సమీపంలోని మామిడి తోటలో అధికార పార్టీకి చెందిన మరో నాయకుడు బరులు సిద్ధం చేస్తున్నారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి నిర్మూలిద్దాం

**జనవరి-12 (పల్లె వెలుగు):**
ఎనిరసన ప్రదర్శనలో వక్తలు-కర్నూలు కార్పొరేషన్ : డ్రగ్స్, గంజాయి రహిత సమాజాన్ని నిర్మించుకుందామని సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కర్నూలు సుందరయ్య సర్కిల్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ కర్నూలు జిల్లా అధ్యక్షుడు సాయిఉదరు అధ్యక్షతన నిర్వహించిన ప్రదర్శననుద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రాజు, రజక సంఘం జిల్లా కార్యదర్శి గురు శేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం గోపాల్ మాట్లాడారు. స్వామివివేకానంద స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి



నిర్మూలిద్దామని, యువతరాన్ని కాపాడుకుందామని అన్నారు. ప్రస్తుతం యువతపై మత్తు పదార్థాల ప్రభావం అధికంగా ఉందని, దీనిని నిర్మూలించేందుకు 'డ్రగ్స్, గంజాయి అంతం ప్రజాసంఘాల పంతం' అనే పేరుతో యువతను చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్తు పదార్థాల నిర్మూలించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. డ్రగ్స్ వాడిన యువత పక్కదారి పడుతూ తమ జీవితాన్ని కోల్పోతోందని తెలిపారు. ఇప్పటికైనా డ్రగ్స్ గంజాయిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఐద్వా రాష్ట్ర నాయకులు అలివేలమ్మ, జిల్లా అధ్యక్షులు శ్యామలమ్మ, వేణమ్మ, డివైఎఫ్‌ఐ నాయకులు హుస్సేన్‌బాష, శిరీష, వీరేష్ ప్రజానాట్యమండలి నాయకులు చిట్టి, రాంబాబు, శేషన్న, మద్దిలేటి కెవిపిఎస్ నాయకులు భాస్కర్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆర్యన్, రమేష్, యోగి సిఐటియు నాయకులు బతకన్నా , ప్రజా సంఘాల నాయకులు పాల్గన్నారు.

# మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు

## ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

**అమరావతి బ్యూరో జనవరి-12 (పల్లె వెలుగు):**
మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా అప్‌గ్రేడ్ అయిన మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమావేనంగా వేతనాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బేబిరాణి, కె.సుబ్బరావమ్మ సోమవారం లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 4,687 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ఉత్వర్వులు ఇచ్చిందని, ఈ కేంద్రాల్లో పని చేస్తున్న మినీ వర్కర్ల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన పూర్తి చేసి మెయిన్ వర్కర్లుగా అప్‌గ్రేడ్ చేసినా.. మెయిన్ వర్కర్లతో సమానంగా ఇవ్వలేదన్నారు. అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు, అనంతపురం జిల్లాల్లో మినీ వర్కర్లు 10వ తరగతి ఉత్తీర్ణులైనా.. మెయిన్ వర్కర్లుగా అప్‌గ్రేడ్ చేయలేదన్నారు. వీరంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. 1,810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదన్నారు. జిఒ 8 ప్రకారం గ్రాట్యుటీ చెల్లించేందుకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నియమనిబంధనలు రూపొందించలేదన్నారు. డిసెంబరు 20 తరువాత కొంతమంది ఉద్యోగ విరమణ పొందారని, వీరికి గ్రాట్యుటీ చట్టం ప్రకారం ప్రయోజనం కల్పించాలన్నారు.ఈ ద్వీప గ్రామంలో ప్రజలు నివసిస్తున్నారంటే-అది వారి నేలపై ఉన్న మమకారానికి నిదర్శనం.సుమారు 2500 మంది నివసిస్తున్న ఈ గ్రామ ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనదేన్నారు.వారు స్పీడ్ బోట్ అవసరం ఉందని కోరారు.టూరిజం శాఖ తరపున దీనిపై చర్యలు తీసుకొని స్పీడ్ బోట్ ఏర్పాటు చేస్తామని తాను వారికి హామీ



ఇచ్చానన్నారు.పులికాట్ సరస్సు ప్రపంచంలోనే అతి పెద్ద బ్రాకిష్ వాటర్ లేక్ చుట్టూ ఉప్పు నీరు ఉన్నప్పటికీ, గ్రామంలో తవ్వితే తాగునీరు లభించడం భగవంతుని అద్భుత సృష్టికి నిదర్శనం.ఇలాంటి ప్రకృతి సంపదను కాపాడుతూ, పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పర్యాటక శాఖ తీసుకుంటుందన్నారు.నేలపట్టులో సీజనల్‌గా వచ్చే ఫ్లెమింగో పక్షులు ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణ.పై నుంచి చూసినప్పుడు ఈ ప్రాంతం అద్భుతమైన ప్రకృతి సౌందర్యంతో మెరిసిపోతుంది. హెల్పర్ల ఉద్యోగోన్నతుల్లో రాజకీయ జోక్యం వల్ల అర్హులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇందుకు నియమనిబంధనలు రూపొందించాలని కోరారు. అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాకినాడ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో వేతనాల బకాయిలు, బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఐలు అభ్యర్థులుగా ఎస్‌ఆర్‌పి, అంకయ్య నామినేషన్లు

**విజయవాడ జనవరి-12 (పల్లె వెలుగు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అభ్యర్థులు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 13న జరిగే ఎన్నికల్లో పోటీకి ఆల్ ఇండియా లాయర్స్



యూనియన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ (ఎస్‌ఆర్‌పి), సత్తు అంకయ్య తమ నామినేషన్లను కౌన్సిల్ సెక్రటరీ పద్మావతికి అందజేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన వందలాది మంది న్యాయవాదుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ రాష్ట్రంలో న్యాయవాదుల సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేస్తున్నామని, భవిష్యత్తులోనూ ఆ పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమస్యలలో ఉన్న న్యాయవాదులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారికి సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంగర కుమార్, నెల్లూరి మాధవరావు, ఐలు వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ నాయకులు బి.వి.రమణారెడ్డి, ఐలు పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాస్‌రావు, రాష్ట్ర నాయకులు వి.రాజారత్నం, వి.కోటేశ్వరరావు, ఆలూరి సుధాకర్ రావు, డి.వెంకటస్వామి, కె.మునిస్వామి, ఎస్.రమేష్ బాబు, వై.రమేష్, పి.సురేష్ కుమార్, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గన్నారు.

# సమస్యలపై ఉక్కు కార్మికుల ఆందోళన

**ఉక్కునగరం (విశాఖపట్నం) జనవరి-12 (పల్లె వెలుగు):**
ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లిస్తామని జారీ చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్



ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూడ కర్మాగారంలో ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించే విధానం చట్టవిరుద్ధమన్నారు. ఇప్పటికే దీనిపై కార్మికులు అనేకసార్లు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సరైన ముడిసరుకు, వనరులు సమకూర్చాలని కార్మికులు చాలా కాలంగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బకొట్టడమే లక్ష్యంగా ప్లాంట్ యాజమాన్యం వ్యవహరిస్తోందని వివరించారు. ఈ నెల కూడా కోతలు విధించే జీతాలు చెల్లించడంతో కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. వాస్తవానికి డిసెంబర్‌లో నూటికి నూరు శాతం ఉత్పత్తి జరిగినప్పటికీ నష్టాల పేరు చెప్పి కార్మికులను యాజమాన్యం మోసం చేస్తోందని విమర్శించారు. 2012లో నిర్ణయించిన వేతనాలనే ఇప్పటికీ కార్మికులు అందుకుంటున్నారని తెలిపారు. ఎక్కువ ధరకు నాసిరకం ముడి సరుకు తీసుకువచ్చి తక్కువ ధరకు స్టీల్ అమ్మడం వల్లే ప్లాంట్‌కు నష్టాలు వస్తున్నాయని వివరించారు.దీనిపైన యాజమాన్యం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్‌ఏను విడుదల చేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, 24 గంటల క్యాంటిన్ సదుపాయం కల్పించాలని, లీవుల పరిధి పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు డి.ఆదినారాయణ, సిఐటియు నాయకులు యు.రామస్వామి, మహేశ్వరరావు, ఐఎన్‌టియుసి నాయకులు రామచంద్రరావు, హెచ్‌ఎంఎస్ నాయకులు దొమ్మేటి అప్పారావు పాల్గొన్నారు.

# పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ పిటిషన్ ఉపసంహరణ

**-న్యూఢిల్లీ బ్యూరో (పల్లె వెలుగు):**
పోలవరం నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉప సంహరించుకుంది. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్



ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ చేసినట్లుగా తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ రిట్ పిటిషన్‌ను సోమవారం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తి జస్టిస్ జోరుమల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ విచారణలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 13-01-2026

# సంపాదకీయం

## జాతికి తలవంపులు తెచ్చే మాటలు



తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి..ౖాశీశ్రీఱఱఝౖశ్రీ ఘఱఅస్త్రఝుస్త్రవ: జాతికి తలవంపులు తెచ్చే మాటలుతెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి స్థానంలో కక్షలు, కార్పణ్యాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారం కోల్పోవడానికి స్వయంకృతాపరాధమే కారణమన్న వాస్తవాన్ని విస్మరించి రాజకీయ ప్రత్యర్థులపై కక్షలు పెంచుకుంటున్నారు. రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం అవుతున్నా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు అక్కడా ఇక్కడా ప్రభావం చూపుతున్నాయి. అయితే ఈ రాజకీయ రొచ్చులో రెండు రాష్ట్రాల ప్రజల సఖ్యత మాత్రం పదిలంగా ఉండటం గమనార్హం! గత ఎన్నికల్లో తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారాన్ని కోల్పోయారు. వారు ఇరువురూ అధికారంలో ఉన్నప్పుడు సఖ్యతతో మెలిగారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నారు. ఈ ఇరువురు నాయకుల మధ్య కూడా సఖ్యత ఉంది. అయితే అధికారం కోల్పోయిన పార్టీలు అసహనంతో రగిలిపోతున్నాయి. ఇటు కేసీఆర్ అండ్ కోకు, అటు జగన్ అండ్ కోకు ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల పొడ గిట్టడం లేదు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులపాల్జేయడానికి కేసీఆర్ అండ్ కోజగన్ అండ్ కో ఒకరికొకరు ఆదర్శంగా మెలుగుతుండటం విశేషం. నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యమేలిన ముతక భాష ఇప్పుడు తెలంగాణలోకి కూడా దిగుమతి అయింది. రప్పా రప్పా నరుకుతామని జగన్‌రెడ్డి మొదలెట్టిన రణన్నినాదాన్ని ఇప్పుడు భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా అందిపుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దునుమాడారు. రేవంత్‌రెడ్డి సైతం నేను తక్కువ తిన్నానా అంటూ దుమ్మెత్తిపోశారు. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ రంగప్రవేశం చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురూ భాష విషయంలో హద్దులు మీరారు. రెండేళ్లుగా చప్పుడు లేకుండా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగంలోకి దిగబోతున్నట్టు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఉన్నట్టుండి కేసీఆర్ క్రియాశీలం ఎందుకయ్యారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరా తీయడం మొదలుపెట్టారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్లీ ముడి సరుకుగా మార్చుకొని తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కూడా చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్లవుతోంది. ఇప్పుడు కూడా తెలంగాణ వాదం పనిచేస్తుందా? తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే హక్కులు ఉన్నాయా? కాంగ్రెస్, బీజేపీలకు హక్కులు లేవా? ఆ పార్టీల నాయకులు తెలంగాణ వారు కాదా? కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ తెలంగాణ హక్కులను పణంగా పెడతాయా? వంటి ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నం అవుతాయి. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వేడి పుట్టించడానికి వెనుక ఉన్న కారణాల విషయానికి వద్దాం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగే వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. అయితే బీఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఈ ఉప ఎన్నికలో కోల్పోయింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు కొంత డీలా పడ్డాయి. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార మార్పిడి జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. దీంతో తాను మౌనంగా ఫాంహౌజ్‌కే పరిమితమైతే పార్టీ శ్రేణులు నీరసపడతాయని కేసీఆర్ భావించి ఉండవచ్చు. తాను బయటకు రావాలంటే ఏదో ఒక రాజకీయ అంశం కావాలి కనుక, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. తన గురువైన చంద్రబాబు మెప్పు పొందడానికి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ అండ్ కో ఆరోపించడం ప్రారంభించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా చంద్రబాబును తెర మీదకు తెచ్చి రాజకీయంగా లాభపడటానికి అలవాటు పడిన ఆ పార్టీ పుష్కర కాలం తర్వాత కూడా అదే పంథాను ఎంచుకుంది.

# విరాట్ నిలకడకు మరో పేరు ఇర్ఫాన్ పఠాన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




ఆదివారం వడోదర వేదికగా కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 91 బంతుల్లో 93 పరుగులు చేసి తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. అయినప్పటికీ తన సూపర్ నాక్‌కి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. కాగా విరాట్ నిలకడ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. విరాట్ నిలకడకు మరో పేరు.. ఇర్ఫాన్ పఠాన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. టెస్టు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికి ప్రస్తుతం కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆసీస్‌తో వన్డేలో తొలుత ఓ సెంచరీ చేసిన విరాట్.. ఆ తర్వాత సౌతాఫ్రికాతో వన్డేలో వరుసగా రెండు సెంచరీలు, ఓ హాఫ్ సెంచరీ చేశాడు. తాజాగా న్యూజిలాండ్‌తో తొలి మ్యాచులో అద్భుతమైన నిలకడ ప్రదర్శిస్తూ చెలరేగి ఆడుతున్నాడు. ఆదివారం వడోదర వేదికగా కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో 91 బంతుల్లో 93 పరుగులు చేసి తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. అయినప్పటికీ తన సూపర్ నాక్‌కి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. కాగా విరాట్ నిలకడ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు.

# సిరీస్ నుంచి వాషింగ్టన్ సుందర్ ఔట్.. ఆ స్థానంలో ఆడేది ఎవరంటే?




స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ విషయం బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. అతడి పక్కటెముకల్లో గాయం కావడంతో రానున్న రెండు వన్డేలకు అతడు దూరమయ్యాడని పేర్కొంది. అతడి స్థానంలో యువ బ్యాటర్ ఆయుష్ బదోనిని ఎంపిక చేసినట్లు తెలిపింది. సిరీస్ నుంచి టీమిండియాకు మరో షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ విషయం బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఆదివారం వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో వాషీ.. వెన్నునొప్పితో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఐదు ఓవర్లు వేసిన తర్వాత నొప్పి తీవ్రతరం కావడంతో మైదానాన్ని వీడాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ ఫీల్డింగ్ చేశాడు. అయితే ఛేదనలో మాత్రం నొప్పిని భరిస్తూనే క్రీజులోకి వచ్చాడు. వికెట్ల మధ్య పరుగెత్తడానికి కూడా సుందర్ చాలా ఇబ్బంది పడ్డాడు. తర్వాతి మ్యాచులకు అతడు అందుబాటులో ఉంటాడా? లేదా? అనే సందేహాల నడుమ బీసీసీఐ అధికారికంగా స్పందించింది.'వాషింగ్టన్ సుందర్(ఔుంష్ట్రఱఅస్త్రశీఅ ాబఅఝుతీ)కు పక్కటెముకల్లో చీలిక ఏర్పడింది. తదుపరి స్కాన్ల తర్వాత వైద్యుల అభిప్రాయం మేరకు సుందర్ ఆటపై అప్‌డేట్ ఇస్తాం. అయితే ప్రస్తుతానికి మిగిలిన రెండు వన్డేలకు అతను అందుబాటులో ఉండడు' అని బీసీసీఐ పేర్కొంది.బదోని అరంగేట్రం..సుందర్ స్థానంలో సెలక్షన్ కమిటీ ఢిల్లీకి చెందిన యువ ఆటగాడు అయుష్ బదోని ఎంపిక చేసింది. రెండో వన్డే జరిగే రాజ్‌కోట్‌లో అతను జట్టుతో చేరనున్నాడు. ఇది బదోనికి అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో తొలి అవకాశం కావడం విశేషం. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే లక్నో సూపర్ జెయింట్స్ అతన్ని రిటైన్ చేసుకోగా, ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఆడుతూ నిలకడైన ప్రదర్శన ఇస్తున్నాడు.

## ప్రభాస్ 'ది రాజాసాబ్' ఫస్ట్ వీకెండ్ కలెక్షన్లు ఇవే!




మారుతి దర్శకత్వంలో వచ్చిన 'ది రాజాసాబ్'మూడు రోజులకు రూ. 183 కోట్ల గ్రాస్ కలెక్షన్‌సంక్రాంతి సెలవుల్లో జోరు మరింత పెరిగే అవకాశం'బాహుబలి'తో ఇండియన్ సినిమా దిశను మార్చిన ప్రభాస్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా దూసుకెళుతున్నాడు. తాజాగా, మారుతి దర్శకత్వంలో వచ్చిన 'ది రాజాసాబ్' హారర్–కామెడీ ఫాంటసీ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మైండ్ గేమ్‌లు, ఛాలెంజింగ్ స్టోరీతో వచ్చిన ఈ సినిమా జనవరి 9 విడుదలైంది. ఈ సినిమాకు నెగెటివ్ టాక్ వచ్చినప్పటికీ... కలెక్షన్ల పరంగా మాత్రం బాగుందనే చెప్పుకోవాలి. మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.112 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. మూడు రోజులకు (ఫస్ట్ వీకెండ్) ప్రపంచవ్యాప్తంగా రూ. 183 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. ఇప్పుడు సెలవులు మొదలైనందున జోరు మరింత పెరిగి, రాబోయే రోజుల్లో భారీ వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## 'మన శంకర వరప్రసాద్ గారు – మూవీ రివ్యూ!



యంగ్ గా స్టైలీష్ గా కనిపించిన చిరంజీవి హైలైట్ గా నిలిచిన సంగీతం కామెడీని పరిగెత్తించిన దర్శకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వెంకీ సంక్రాంతికి సందడి చేసే సినిమా చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన సినిమానే 'మన శంకర వరప్రసాద్ గారు'. ఇంతవరకూ వరుస హిట్స్ ఇస్తూ వచ్చిన అనిల్ రావిపూడి నుంచి ఈ సినిమా రూపొందడం .. వెంకటేశ్ గెస్ట్ రోల్ చేయడం .. చిరంజీవి – నయనతార రొమాన్స్ ను టచ్ చేస్తూ సాగే 'మీసాల పిల్ల' సాంగ్ పాప్యులర్ కావడం ఈ సినిమాపై అందరిలో ఆసక్తిని పెంచుతూ వెళ్లాయి. సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమా, ఏ స్థాయిలో సందడి చేసిందనేది చూద్దాం.కథ: శంకర వరప్రసాద్ (చిరంజీవి) నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీలో ఆఫీసర్ గా పనిచేస్తూ ఉంటాడు. అతని భార్య శశిరేఖ (నయనతార) పెద్ద బిజినెస్ విమెన్. తండ్రి జీవీఆర్ (సచిన్ ఖేడ్కర్)కి సంబంధించిన వ్యాపార వ్యవహారాలను ఆమె చక్కబెడుతూ ఉంటుంది. ప్రసాద్ – శశిరేఖకి విడాకులు జరిగిపోయి 10 ఏళ్లు అవుతుంటుంది. పిల్లలను కూడా తన కంటపడకుండా చేయడం పట్ల ప్రసాద్ బాధపడుతూ ఉంటాడు. తండ్రి పట్ల పిల్లలకి సదాభిప్రాయం లేకుండా చేసిందని తెలుసుకుంటాడు.

## ఆ మూడు రోజులు ఫ్యాన్స్‌కు నో ఎంట్రీ.. ఎందుకంటే?




మహిళల ప్రీమియర్ లీగ్ 2026కి ఎన్నికల ఎఫెక్ట్ తగలనుంది. మ్యాచులు జరుగుతున్న నవీ ముంబైలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో భద్రతా బలగాలు సరిపోవని పోలీసులు బీసీసీఐకి చెప్పినట్టు సమాచారం. ఇదే జరిగితే మూడు రోజులు ఫ్యాన్స్ లేకుండానే మ్యాచులు నిర్వహిస్తారు. ఆ మహిళల ప్రీమియర్ లీగ్ 2026కి ఎన్నికల ఎఫెక్ట్ తగలనుంది. డబ్ల్యూపీఎల్ 2026)లోభాగంగా జనవరి 17 వరకు మ్యాచులన్నీ నవీ ముంబై వేదికగానే జరుగనున్నాయి. అయితే అక్కడ జనవరి 15న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఆ స్థానిక ఎన్నికల నేపథ్యంలో భద్రతా బలగాలు సరిపోవని.. డబ్ల్యూపీఎల్ మ్యాచులకు భద్రత ఏర్పాటు చేయలేమని పోలీసులు బీసీసీఐకి స్పష్టం చేశారు. దీంతో మూడు రోజుల పాటు డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లకు ప్రేక్షకులకు అనుమతి లేనట్టు తెలుస్తోంది.ఎన్నికల ప్రక్రియతో పాటు డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు ఒకేసారి జరగడం వల్ల భద్రతా ఏర్పాట్లపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుందని పోలీసులు బీసీసీఐ కి వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో పోలింగ్ రోజు జరిగే మ్యాచ్‌ను ఫ్యాన్స్ లేకుండానే నిర్వహించనున్నారు. అయితే కేవలం జనవరి 14, 15, 16 తేదీల్లో జరిగే మ్యాచ్‌లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందా? లేదా మిగతా అన్ని మ్యాచులకు ఈ నిర్ణయాన్ని కొనసాగిస్తారా? అనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.టికెట్లపై అనిశ్చితి..ఈ ఎన్నికల ప్రభావం ఇప్పటికే టికెట్ విక్రయాల్లో కనిపిస్తోంది. అధికారిక ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లో జనవరి 14 నుంచి 16 వరకు జరిగే మ్యాచ్‌లకు టికెట్లు అందుబాటులో లేవు. ఇదే పరిస్థితి కొనసాగితే మూడు మ్యాచ్‌లు ప్రేక్షకులు లేకుండానే జరగనున్నాయి. జనవరి 14న ఢిల్లీ క్యాపిటల్స్– యూపీ వారియర్స్, జనవరి 15న ముంబై ఇండియన్స్– యూపీ వారియర్స్, జనవరి 16న గుజరాత్ జెయింట్స్–రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.బీసీసీఐ మౌనం..డబ్ల్యూపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను బీసీసీఐ నవంబర్ 29న విడుదల చేయగా.. ఎన్నికల తేదీలు మాత్రం డిసెంబర్ 15న ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే డబ్ల్యూపీఎల్ కమిటీకి సమాచారం అందినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ స్టేడియానికి ఫ్యాన్స్ ఎంట్రీపై బీసీసీఐ ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడంతో అభిమానుల్లో గందరగోళం నెలకొంది. టోర్నమెంట్ ఆరంభంలో మాత్రం స్టేడియాలు కళకళలాడాయి. ప్రారంభ మ్యాచ్‌కు దాదాపు పూర్తి స్థాయి ప్రేక్షకులు హాజరుకాగా.. వీకెండ్ డబుల్ హెడ్డర్లకు కూడా మంచి స్పందన లభించింది. మహిళల క్రికెట్‌పై అభిమానుల ఆసక్తి పెరుగుతున్న వేళ ఈ నిర్ణయం నిరాశ కలిగిస్తోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com